# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

మంగళవారం 12, నవంబర్ 2024 | 16 పేజీలు




## ఖమ్మం చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు

మార్చి 2025 నాటికి రేచర్ల (ఏలూరు) వరకు జాతీయ రహదారి పూర్తి చేయాలి

పంద్రాగస్టు నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం పూర్తి

ఖమ్మం ఔటర్ రింగ్ రోడ్డుపై మీడియా సమావేశంలో మంత్రి తుమ్మల

ఖమ్మం బ్యూరో నవంబర్11, ప్రభాత వార్త:

2వ పేజీలో...



# అంతా..గోప్యమే..

## పౌరసరఫరాల శాఖలో అంతులేని అవినీతి..?

ఎఫ్‌సీఐ నిబంధనలకు తిలోధకాలు

నాటి కోవిడ్ -19 సడలింపులే నేటికి కొనసాగింపు

గోను సంచుల్లో దాగి ఉన్న అవినీతి ఎంత ..?

కొత్త సంచుల పేరుతో బిల్లులు...

థర్డ్‌గ్రేడ్ సంచులు సరఫరా

భద్రాద్రికొత్తగూడెం, ప్రభాతవార్త ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వ సహకారంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పౌరసరఫరాల శాఖ విధివిధానాల్లో అడుగడుగునా అవినీతిలో కూరుకుపోయిందనే విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నిరుపేదకు తిండి గింజలు అందించాలనే ధ్యేయంతో పౌరసరఫరాల శాఖను ఏర్పాటు చేసి ఆ శాఖ ద్వారా చౌకదుకాణాలకు నిత్యావసర వస్తువులు సరఫరా చేస్తుంది. అంతేకాకుండా ఆశ్రమ పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్‌లకు, ప్రభుత్వ పాఠశాలలకు వివి ధ పథకాల కింద బియ్యం సరఫరా చేస్తుంది. అంతేకాకుండా కేంద్ర ప్రభు త్వ సహకారంతో వేలకోట్ల నిధులను కేటాయిస్తూ రైతు పండించే ప్రతి వడ్ల గింజను మద్దతు ధర ప్రకటించి సొసైటీలు, మార్కెట్‌కమిటీలు, వెలుగు సమా ఖ్యలు, జీసీసీ వంటి సంస్థల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రబీ, ఖరీఫ్ సీజన్‌లలో ధాన్యం కొనుగోలు చేస్తుంది. ఇట్టి కొనుగోలు చేసిన ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రైస్ మిల్లర్ల వారీగా అర్హతలను బట్టి ధాన్యం కేటాయిస్తారు. ఇట్టి ధాన్యాన్ని మర ఆడి క్వింటా ధాన్యానికి 65 కేజీల బియ్యం ఎఫ్‌సీఐ, సీఎంఆర్ సెంటర్‌లకు పౌరసరఫరాల నిబంధనల ప్రకారం అప్ప జెప్పుతారు. అయితే రైతుల వద్ద నుంచి నేరుగా పౌరసరఫరాల సంస్థ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల నుండి మొదలై రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపు, బియ్యం ఎఫ్‌సీఐకు అప్పజెప్పే వరకు అడుగడుగునా ముడుపుల వ్యవహారం చోటుచేసుకుంటాయన్నది బహిరంగ ఆరోపణలు.

వివరాలు 2లో..






2వ పేజీలో...

## రైతు కళ్ళల్లో ఆనందం చూడటానికే రుణమాఫీ చేశాం

4 లక్షల50వేల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నాం

విద్య,వైద్యానికి పెద్దపీట

తెలంగాణలో దొర పాలన చూశారు

27రోజుల్లో రూ.18వేల కోట్ల రుణమాఫీ

నేను పేల్చబోయే బాంబు ఏంటో కేటీఆర్‌కు తెలుసు

ఢిల్లీలో అదాని, అంబాని ఎవరిని కలిశారో కేటీఆర్ చెప్పాలి : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

16 లో..

## మావోయిస్టుల కదలికలను..పసిగట్టాలి

-ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయి

-ఉనికి కోసం మావోయిస్టులు అభివృద్ధిని అడ్డుకుంటే ఉపేక్షించేది లేదు

-సరిహద్దున గల ఇతర రాష్ట్ర అధికారులతో సమన్వయంగా పనిచేయాలి

-రాష్ట్ర డీజీపీ డా.జితేందర్

-రామయ్య సేవలో డీజీపీ, పోలీసు ఉన్నతాధికారులు

భద్రాచలం, ప్రభాతవార్త : మావోయిస్టులను కదలికలను ఎప్పటికప్పుడు పసిగడుతూ అప్రమత్తంగా ఉండాలని, మావోయస్టుల వంఛ నుంచి అమాయక ప్రజలను కాపాడాలని స్థానిక పోలీసు యంత్రాంగానికి తెలంగాణ రాష్ట్ర డీజీపీ డా.జితేందర్ ఆదేశించారు. సోమవారం ఆయన భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని సారపాకలో మావోయిస్టుల కదలికలపై దృష్టి

## శుభ్రం చేయడానికే అనుమతులు.. కూల్చడానికి కాదు

- 'వార్త' కథనానికి స్పందించిన ఖమ్మం సర్కిల్ ఎస్ఈ శ్రీనివాస్

- అనధికారికంగా కూల్చి.. స్క్రాబ్‌ను తరలించిన కాంట్రాక్టర్

- రూ.30 లక్షల స్క్రాబ్ అమ్మేశారు...మళ్లీ ఒక స్టోర్ నుంచి తెప్పించినట్లు సమాచారం

- ఇదంతా నడిపిస్తున్న అధికారి ఎవరు..?

- 'వార్త' కథనంతో స్థలాన్ని శుభ్రం చేసే పనిలో గుత్తేదారు

పాల్వంచ, ప్రభాతవార్త:



2 లో..

# అంతా గోప్యమే

**(మొదటి పేజీ తరువాయి..)**

గత నాలుగు సంవత్సరాల నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో చిత్రవిచిత్ర సంఘటనలు చోటుచేసుకుని అనేక రైస్ మిల్లులు, అధికారులపై కేసులు నమోదు అయిన సంఘటనలు కోకొళ్లలు. అసలు పంటకు పనికి రాని భూములలో వరి పండించామని, అట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మినట్లు అవి రైస్ మిల్లులకు తరలించినట్లు రికార్డుల్లో చూపించి ప్రభుత్వ సొమ్ము దోచేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇది చాలవన్నట్లు జిల్లాపౌరసరఫరాల కార్యాలయాల్లో కొంత తరం అవినీతికి తెర లేపిన సంఘటనలు అటు రాజకీయ నాయకులను, ఇటు ఉన్నత స్థాయి అధికారులను ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఈ శాఖలో ఈ తరహాలో "అంతులేని అవినీతి" జరుగుతుందా అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వివరాలలోకి వెళితే ... ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని గోనె సంచుల ద్వారా బస్తాకు 65 కేజీల చొప్పున ధాన్యం నింపి జిల్లా పౌరసరఫరాల శాఖ కేటాయించిన రైస్‌మిల్లులకు ఎలాట్మెంట్ ప్రకారం తరలించడం జరుగుతుంది. అయితే ఇట్టి ధాన్యాన్ని తరలించడానికి వాడే గోనె సంచుల కొనుగోలులో అంతులేని అవినీతి జరిగిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**–నాటి కోవిడ్ –19 సడలింపులే నేటికి కొనసాగింపు**

2019వ సంవత్సరంలో కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని భయాందోళనకు గురి చేస్తూ మనిషి బ్రతుకు జీవుడా అనే స్థాయికి దిగజార్చింది. అట్టి పరిస్థితుల్లో భారత దేశవ్యాప్తంగా అనేక పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు కుదేలయ్యి మూతబడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. అటువంటి సమయంలో పౌరసరఫరాల శాఖను నిత్యం అవసరం అయ్యే కోట్లాది గోనె సంచులు కొరత విపరీతంగా ఏర్పడింది. ఈ పరిస్థితులు గమనించిన కేంద్ర ప్రభుత్వం నిబంధనలను సడలిస్తూ తాత్కాలికంగా కొన్ని ఉత్తర్వులను జారీ చేసింది. అందులో ఒక భాగమైన ఖాళీ సంచుల కొనుగోలు ఒకటి. ఈ నిబంధనను ఆసరా తీసుకుని తెలంగాణలోని వివిధ జిల్లాల పౌరసరఫరాల శాఖ మేనేజర్లు అవినీతికి తెర లేపారు. కొత్త సంచిలో తయారీ అందుబాటులో లేకపోవడం వలన స్థానికంగా దొరికే చౌకదుకాణాల్లోను, పాత సంచుల వ్యాపారస్తుల వద్ద కొనుగోలు చేసి తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యంను రైస్ మిల్లులకు తరలించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఒకానొక సమయంలో పాత సంచులు కూడా సరిపోక ప్లాస్టిక్ సంచులను సైతం ఉపయోగించారు. ఇదిలా ఉండగా .. కోవిడ్ అనంతరం కూడా అదే పాత సంచులను నేటికి కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేస్తూ కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**–గోనె సంచుల్లో దాగి ఉన్న అవినీతి ఎంత ..?**

ఇటు ప్రజాప్రతినిధులు, అటు ప్రభుత్వ ఉన్నతాధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకత పాటిస్తామని, ప్రజలకు ఇచ్చే రేషన్‌బియ్యంలో నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తామని, అనునిత్యం ఉద్ఘాటిస్తూనే ఉంటారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఒక గోనె సంచికి సుమారు రూ.70లు కేటాయిస్తుంది. ఖమ్మం జిల్లాలో 66, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 35 రైస్ మిల్లులు పౌరసరఫరాల శాఖ అనుమతితో ధాన్యం దిగుమతి చేసుకుంటుంది. అయితే ఉమ్మడి జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు గాను ఖమ్మం జిల్లాకు సుమారు లక్షా 50వేలు, భద్రాద్రి జిల్లాకు లక్షా 60వేల గోనె సంచిలను ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేసినట్లు సమాచారం. ఇట్టి సరఫరా చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి అతి తక్కువ శాతం మాత్రమే కొత్త సంచులను కేటాయిస్తూ అధిక మొత్తంలో సెకండ్, థర్డ్, ఫోర్త్ గ్రేడ్ సంచులను ఆంధ్ర ప్రాంతాలైన తుని, విశాఖపట్నం, కాకినాడ వంటి ప్రాంతాల నుండి తక్కువ మొత్తంలో కొనుగోలు చేసి సరఫరా చేస్తున్నారని విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఇంతకన్నా ఘోరమైన విషయం ఏమిటంటే ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి వచ్చిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు బియ్యం పట్టి అదే ఖాళీ సంచిని తిరగదీసి అందులో నింపి సంబంధిత రైస్ మిల్లర్ వివరాలను లేబుల్ ద్వారా ప్రింట్ చేసి ఎఫ్‌సీఐకు పంపిస్తున్నారు. ఒక్క 2022, 23 ఖరీఫ్‌సీజన్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి సుమారు లక్షా 64 వేల గోనె సంచులు, ఖమ్మం జిల్లా రైస్ మిల్లుల నుండి లక్షా 61వేల గోనె సంచుల ద్వారా బియ్యం పట్టి ఎఫ్‌సీఐకు అప్పజెప్పినట్లు సమాచారం. ఈ విధంగా సరఫరా చేస్తే బియ్యం బస్తాలు గోడౌన్‌లో దిగుమతి, ఎగుమతి చేసినప్పుడు పగిలిపోతున్నాయి. ఇటువంటి పాత సంచులలో బియ్యం సరఫరా చేయడం ఎఫ్‌సీఐ నిబంధనలకు పూర్తి విరుద్ధమైన అధికారుల ముడుపుల ముందు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు కూడా దాసోహం అవుతున్నారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గత నాలుగు సంవత్సరాల నుంచి చౌకదుకాణాలకు వస్తున్న బియ్యం సంచులను పరిశీలిస్తే గోనె సంచులలో ఎన్ని కోట్ల అవినీతి దాగి ఉందో అర్థమవుతుందని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. సుమారు ఒక భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోనే సుమారు 25లక్షల ఖాళీ గోనె సంచులు కొనుగోలు చేస్తున్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ఇదే అదునుగా చూసుకుని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అరకొర కొత్త సంచులను సైతం మార్చి పాత సంచులను వాడుతున్నారని కొనుగోలు కేంద్ర నిర్వాహకులపై ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# ఖమ్మం చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు

**ఖమ్మం బ్యూరో నవంబర్11, (ప్రభాత వార్త):**

ఖమ్మం చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు పనులు, ఖమ్మం నుండి రాజమండ్రి వద్ద ఉన్న దేవరపల్లి వరకు అదేవిధంగా కోదాడ నుంచి కొర్రరి వరకు, అమరావతి నుంచి ఖమ్మం మీదుగా వెళ్లే జాతీయ రహదారి పనులు త్వరితగతిన పూర్తి కానున్నాయని, ఖమ్మం జిల్లాలో సాగునీటి వసతి లేని రఘునాధపాలెం మండలానికి రాబోయే పంద్రాగస్టు నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటి సరఫరాకు కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.సోమవారం రాష్ట్ర వ్యవసాయ, మార్కె టింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి అల్లిపురం ధంసలాపురం మధ్యలో ఉన్న ఖమ్మం ఔటర్ రింగ్ రోడ్డు ప్రదేశంలో ఖమ్మం జిల్లాలో నూతన రోడ్ల నిర్మాణ అంశంపై మీడియా సమావేశం నిర్వహించారు. ఖమ్మం జిల్లా నుంచి పరిసర ప్రాంతాలకు నూతనంగా వేయబోతున్న జాతీ య రోడ్ల వివరాలను నేషనల్ హైవే సంస్థ మేనేజర్ దివ్య ముందుగా తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లా డుతూ, గతంలో తాను మంత్రిగా పనిచేసిన సమయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని దాదాపు 45 మండలాలకు సాగునీటి సరఫరా కార్యక్ర మాలు చేపట్టామని మంత్రి గుర్తు చేశారు. పాలేరు నియోజకవర్గం పరిధిలో భక్త రామదాసు ప్రాజెక్టుతో 70 వేల ఎకరాలకు నీళ్ల ఇచ్చామని తెలిపారు. ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపల్లి మండలంలో సాగునీటి వసతి లేదని, ఎత్తైన ప్రాంతంలో ఉన్నందున సాగర్ నుంచి 66.33 కోట్లతో మంచుకొండ ఎత్తిపోతల పథకం మంజూరు చేశామని, వి.వెంకటాయపాలెం గ్రామం దగ్గర 13 కిలోమీటర్ల వద్ద పంపు ఏర్పాటు చేసి మంచుకొండ ఎత్తిపోతల ద్వారా రఘునాధపాలెం మండలంలోని 30 చెరువులకు సాగర్ నీటి సరఫరా చేస్తామని అన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులకు టెండర్లు వారం రోజులలో పిలిచి రాబోయే స్వాతంత్ర్య దినోత్స వం నాటికి పనులు పూర్తి చేసి మండలానికి సాగునీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. సాగునీటి సరఫరా ద్వారా రఘునాధపాలెం మండలంలో మరింత హార్టికల్చర్ పంట విస్తరిస్తుందని అన్నారు.హైదరాబాదు నుంచి విశాఖపట్నం కారిడార్ లో భాగంగా సూర్యాపేట, ఖమ్మం వరకు నాలుగు లైన్ల హైవే నిర్మాణం పూర్తి చేశామని, ప్రస్తుతం ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ నాలుగు లైన్ల హైవే మొత్తం 165 కిలోమీటర్లు 5 ప్యాకేజీ లలో చేపట్టడం జరిగింద ని అన్నా రు. ఖమ్మం జిల్లాలో మొదటి ప్యాకేజీ క్రింద 772 కోట్లతో 33 కిలోమీటర్ల తల్లంపాడు నుంచి సోమవరం వరకు రోడ్డు పనులు 60 శా తం, రెండవ ప్యాకేజ్ క్రింద 637 కోట్లతో 29 కిలోమీటర్ల మేర సోమ వారం నుంచి చింతగూడెం వరకు చేపట్టిన హైవే పనులు 62 శాతం, మూడవ ప్యాకేజీ క్రింద చింతగూడెం నుంచి రేచర్ల (ఏలూరు) వరకు 804 కోట్లతో చేపట్టిన 42 కిలోమీటర్ల మేర రోడ్డు పనులు 66 శాతం పూర్తయ్యాయని, వచ్చే మార్చి 2025 నాటికి హైవే నిర్మాణ పనులు వంద శాతం పూర్తి కావాలని, హైవే పూర్తయ్యే సమయానికి ఆర్.ఓ.బి. కూడా పూర్తి కావాలని, ఆ దిశగా రైల్వే అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. నాగపూర్ అమరావతి జాతీయ రహదారి ఎన్ హెచ్ 163జీ లో భాగంగా ఖమ్మం నుంచి విజయవాడ వరకు 2154 కోట్లతో 90 కిలోమీటర్లు, వరంగల్ నుండి ఖమ్మం 2300 కోట్లతో 108 కిలోమీటర్ల జాతీయ రహదారి పనులు ఇటీవల ప్రారంభమయ్యాయని, వీటిని నిర్దేశిత రెండు సంవత్సరాల్లోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఖమ్మం నుంచి కురవి రోడ్, కురవి నుంచి అమరావతి రోడ్డు కనెక్టివిటి వస్తే ఖమ్మం పట్టణానికి రింగ్ రోడ్డు పూర్తవుతుందని, అమరావతి రోడ్డుకు సర్వీస్ రోడ్లు వేసే ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. అనంతరం పాత్రికేయులు అడిగిన వివిధ అంశాలపై మంత్రి సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల కదలికలను పసిగట్టాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

సారించాలనే అంశాలపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించడానికి వచ్చారు. తొలుత సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్‌కు చేరుకున్న డీజీపీకు స్థానిక ఎస్పీ రోహిత్‌రాజ్ పోలీసు మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం సమావేశాన్ని ప్రారంభించారు. సమావేశంలో అధికారులందరూ ప్రస్తుతం సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై ప్రస్తుత స్థితిగతులను డీజీపి వివరించారు. ఈ సందర్భంగా డీజీపీ డా.జితేందర్ మాట్లాడుతూ .. ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుని,అభివృద్ధి నిరోధకులుగా మారిన మావోయిస్టుల వలన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తెలంగాణ,చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో పనిచేసే అధికారులు తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు.పొరుగు రాష్ట్రాల సరిహద్దు అధికారులతో సమన్వయం పాటిస్తూ పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.కాలం చెల్లిన సిద్ధాంతాలతో అమాయకులైన ఆదివాసీలను అభివృద్ధికి,సంక్షేమానికి దూరం చేస్తూ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ అగ్రనాయకులు తమ పబ్బం గడుపుకుంటున్నారని మండిపడ్డారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా, ఇతర సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తున్నాయని అన్నారు.కాగా మావోయిస్టు పార్టీకి చెందిన అగ్రనాయకులు తమ ఉనికిని చాటుకోవడానికి ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ,అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకుంటూ దుశ్చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. మావోయిస్టుల కదలికలను అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పసిగడుతుండాలని డీజీపీ ఆదేశించారు. సమావేశంలో డీజీపితో పాటు డీజీపీ ఇంటిలిజెన్స్ శివధర్ రెడ్డి,మల్టీ జోన్1 ఐజీపి చంద్రశేఖర్ రెడ్డి, కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు.వీరితో పాటు ఇతర సిఆర్పిఎఫ్ అధికారులు, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ములుగు జిల్లా ఎస్పీ డా.శబరీష్,భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే ,గ్రేహౌండ్స్ ఎస్పీ రాఘవేందర్ రెడ్డి, ట్రైనీ ఐపిఎస్‌లు పాల్గొన్నారు.

**–రామయ్య సేవలో డీజీపీ, పోలీసు ఉన్నతాధికారులు**

ఐటీసీ గెస్ట్‌హౌస్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశం అనంతరం డీజీపీ డా.జితేందర్, పోలీసు ఉన్నతాధికారులుభద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణంకు చేరుకున్న డీజీపీ, పోలీసు ఉన్నతాధికారులకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి దేవస్థాన మర్యాదలతో మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని దేవస్థానం ఆవరణం ముందు ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా వేదపండితులు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి శాలువాతో సన్మానించి శ్రీస్వామి వారి మెమొంటో, ప్రసాదం, కళ్యాణ అక్షింతలను అందజేశారు.

# శుభ్రం చేయడానికే అనుమతులు... కూల్చడానికి కాదు...

**పాల్వంచ, నవంబర్ 11 – ప్రభాతవార్త:**

"పాల్వంచ జెన్కో కాలనీలోని విద్యుత్‌శాఖ ఎన్‌పీడీసీఎల్‌కు సంబంధించిన సబ్‌స్టేషన్ భవనాల కూల్చివేత, లక్షలు విలువ చేసే స్క్రాబ్ అక్రమ తరలింపుపై వస్తున్న ఆరోపణలు అంతా వాస్తవమే అని తాజాగా వెల్లడైంది.. ఖమ్మం సర్కిల్ ఎస్ఈ ఆదేశాలు ఇచ్చింది ఆ స్థలాన్ని శుభ్రం చేయించడం, పిచ్చిమొక్కలు తొలగించడానికే తప్పా సబ్ స్టేషన్ భవనాలను కూల్చివేయమని కాదన్న విషయం స్పష్టమైంది. స్వయంగా ఆ అధికారే తాను భవనాలు కూల్చివేయడానికి అనుమతులు ఇవ్వలేదని చెప్పడం మరీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. అయితే పెద్ద బాస్ అనుమతులు ఇవ్వకపోతే ఈ ఆలోచన ఎవరికి పుట్టింది. ఎవరు ఇంతటి సాహసానికి ఒడిగట్టారు., ఉన్నతాధికారికి తెలియకుండానే భవనాలను కూల్చివేయడంతో పాటు అక్కడ ఎలాంటి స్క్రాబ్ లేకుండా బయటికి తరలించడానికి ఎందుకు ఇంత ధైర్యం వచ్చింది. కేవలం కాంట్రాక్టర్ ఒక్కడే ఇదంతా చేయలేదు. ఎందుకంటే విద్యుత్ అధికారుల పర్యవేక్షణ లేకుండా ఏ పనులు జరగవు. అలాంటిది కేవలం కాంట్రాక్టర్ ఇదంతా చేశాడంటే నమ్మకం కలగడం లేదంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఖచ్చితంగా ఎవరో ఒక అధికారి హస్తం ఉండి ఉంటుందని, ఆ అధికారి చెప్పడం వల్లనే ఇదంతా చేసి ఉంటాడని పలువురు భావిస్తున్నారు. విద్యుత్‌శాఖకు సంబంధించిన పనిచేయని ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లకు సంబంధించిన ఇనుప సామాగ్రితో పాటు భవనం కూల్చివేయడం సమయంలో వచ్చిన మొత్తం ఇనుప సామాన్ల విలువ సుమారు రూ.30 లక్షల వరకు ఉంటుంది. అయితే ఆ స్క్రాబ్ మొత్తం బయట దుకాణాల్లో అమ్ముకున్నట్లు సమాచారం... ఈ విషయాలను తెలుపుతూ వార్తా పత్రిక సోమవారం నాడు "మేము ఎలాంటి అనుమతులూ ఇవ్వలేదు" అంటూ ప్రచురించిన శీర్షికకు ఉన్నతాధికారులు స్పందించారు. అసలు ఏం జరిగిందనే కోణంలో ఆరా తీస్తున్నట్లు సమాచారం...

**– జంగిల్ క్లియరెన్స్‌కు అనుమతులు ఇస్తే.. భవనాన్ని ఎలా కూల్చారు..?**

ఖమ్మం సర్కిల్ ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ పాల్వంచలోని సబ్ స్టేషన్‌లో ఉన్న జంగిల్ క్లియరెన్స్ కోసమే అనుమతులు ఇచ్చాము.. భవనాలు కూల్చివేయమని ఎవరికి ఎలాంటి ఆర్డర్స్ ఇవ్వలేదు అని స్పష్టం చేసిన నేపద్యంలో... అసలు జంగిల్ క్లియ రెన్స్ కోసం అనుమతులు ఇస్తే స్థానిక ఆ శాఖ అధికారులు ఆ విషయాన్ని కాంట్రా క్టర్‌కు చెప్పలేదా.? లేకపోతే కాంట్రాక్టర్‌కు ఆ విషయం అర్థంకాక జంగిల్ క్లియరెన్స్ అంటే ఆ భవనాలు మొత్తం కూల్చివేసి చదును చేయడం అని అనుకున్నాడా.? ఒకవేళ అలా అనుకుంటే భవనాలు కూల్చివేస్తున్న సమయంలో అధికారులు ఎక్కడికెళ్లారు... వారి పర్యవేక్షణ లేకుండా ఇంత దర్జాగా కాంట్రాక్టర్ ఎలా భవనాలు కూలుస్తాడు. అంటే అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నట్టే కదా.. అంటూ ప్రజలు పలు అను మానాలు వ్యక్తం చేస్తున్నారు. కేవలం కాంట్రాక్టర్ ప్రభుత్వ అధికారులను శాసించే స్థాయికి ఎదిగాడా.? లేదా అధికారులే కాసులకు కక్కుర్తి పడి తమ వాటా తమకు వస్తుంది కదా... ఏం జరిగినా పర్వాలేదు అనుకొని ఇదంతా చేయించారా అంటూ ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**రూ.30 లక్షల స్క్రాబ్ అమ్మేశారు... మళ్లీ ఒక స్టోర్ నుంచి తెప్పించినట్లు సమాచారం**

సబ్‌స్టేషన్‌కు సంబంధించిన భవనం కూల్చివేసే సమయంలో క్వాంటిటీ వేయకుండా ఏది చేయరు. అయితే కాంట్రాక్టర్‌తో పాటు ఇద్దరు ఇంజనీర్లు దగ్గరుండి క్వాంటిటీ వేసిన తర్వాతనే కూల్చి వేస్తారు. అసలు ఎలాంటి క్వాంటిటీ లేకుండానే ఓ వైపు కూల్చివేస్తుంటే మరో వైపు ఇనుప రాడ్‌లను కటింగ్ చేస్తున్నారు. అది ఎలా జరుగుతుంది అంటూ పలువురు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. కనీసం ముగ్గురు ఇంజనీర్లు పర్యవేక్షణలో తప్ప కేవలం కాంట్రాక్టర్ ఒక్కడే ఇలా చేయడని, ఓ వైపు కూల్చి వేత జరుగుతున్నా కానీ మరో వైపు స్క్రాబ్ మొత్తం చోరీ జరుగుతోందని, అయితే ఇది కాంట్రాక్టర్ చేస్తున్నాడా.. లేదా ఇనుప దుకాణాలు చోరీ చేసుకుని వెళ్లిపోయారా అనే విషయాలు ఇంకా బయటికి రావాల్సి ఉంది. అయితే ఈ స్క్రాబ్ విలువ రూ. 30 లక్షల వరకు ఉంటుంది. 'వార్త' పత్రికలో వచ్చిన కథనానికి అధికా రులు స్పందించి కిందిస్థాయి అధికారులను వివరణ కోరగా వారు భయపడి బయటికి పంపించిన స్క్రాబ్‌ను మరలా కొంత వరకు తెప్పించినట్లు సమాచారం. ఈ విషయమై ఖమ్మం సర్కిల్ ఎస్ఈ శ్రీనివాస్‌ను వివరణ కోరగా... మేం ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. కేవలం ఆ స్థలంలో ఉన్న చెత్తను తొలగించడానికి మాత్రమే అనుమతులు ఇచ్చాం. జంగిల్ క్లియరెన్స్ కోసమే అనుమతులు ఇచ్చాం. కానీ భవనాలు కూల్చివేయమని చెప్పలేదు. ఈ విషయాన్ని 'వార్త' పత్రికలో చూసి తెలుసుకున్నాను. దీనికి సంబంధించి సదరు అధికారులకు నోటీసులు పంపించాము. పూర్తి వివరాలు తనకు పంపాలని చెప్పాం.

# తెలుగువారి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు ఎన్‌టిఆర్

## -టిడిపి జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం

*నేలకొండపల్లి, నవంబర్ 11 (ప్రభాతవార్త):*

తెలుగువారి ఆత్మగౌరవాన్ని, కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన గొప్ప మహనీయుడు ఎన్‌టిఆర్ అని టిడిపి జిల్లా కన్వీనర్, పార్టీ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం వెల్లడించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ పోటీ చేసి ఎక్కువ స్థానాలను గెల్చుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. సోమవారం రాత్రి రామచంద్రాపురం గ్రామం నందు టిడిపి పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. తొలుత తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం



పార్టీ జండాను టిడిపి పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ కొండబాల కరుణాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ దేశంలో ప్రజా సంక్షేమ పథకాలకు నాంది పలికిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కుతుందని ఆయన అన్నారు. తెలుగు జాతికి, సంస్కృతికి అమూల్యమైన సేవలు అందించిన గొప్ప వ్యక్తి ఎన్‌టిఆర్ అని ఆయన కొనియాడారు. ఎన్‌టిఆర్ ఆశయాలతో తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు ప్రజల గుండెలలో చిరస్థాయిగా ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి కనగాల సాంభశివరావు, రాష్ట్ర నాయకులు మల్లెంపాటి అప్పారావు, చుండూరు రాజరాజేశ్వరి, భక్కని నర్సింహులు, టిడిపి జిల్లా నాయకులు మందడపు సుధాకర్, పాలడుగు కృష్ణ, చెరుకూరి చలపతి, స్వామి దొర, నేలకొండపల్లి మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు, ప్రధాన కార్యదర్శి నల్లమాసు మల్లయ్య, మండల టిడిపి నాయకులు సూరపనేని రామకృష్ణ, నూక హనుమంతరావు, దుద్దెల గోపాలరావు, గడిపూడి వెంకటేశ్వరరావు, గోగినేని వెంకట సీతారామారావు, కోలేటి మస్తాన్, వివిధ మండలాల టిడిపి నాయకులు మందపల్లి కోటి, సానబోయిన శ్రీనివాస్, నార్లపాటి శ్రీనివాసరావు, రావుట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## 12న ఐక్య క్రిస్మస్ సంబరాలు



*కల్లూరు, నవంబర్ 11, (ప్రభాతవార్త)*

కల్లూరులో డిసెంబర్ 12న జరిగే ఐక్య క్రిస్మస్ సంబరాలను ఘనంగా నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్. పి. ఎనోష్‌కుమార్ అన్నారు. మండల అధ్యక్షులు తేళ్ళ ఎబినేజర్ అధ్యక్షతన సోమవారం టిజిఎం ప్రేయర్ టవర్ నందు జరిగిన మండల సేవకుల సమావేశంలో ఎనోష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ డిసెంబర్ 12న జరిగే ఐక్య క్రిస్మస్ సంబరాల పోస్టర్‌ను జిల్లా ప్రేయర్ సెల్ అధ్యక్షులు తేళ్ళ నిర్మల్‌కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. రాజా ఫెయిత్ మినిస్ట్రీస్ హైదరాబాద్ పాస్టర్ రాజా హెబెల్ ఈ సంబరాలకు హాజరు కానున్నారని, ముఖ్య అతిథులుగా మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఈ సంబరాల్లో పాల్గొంటారని తెలిపారు. ప్రత్యేక ఆకర్షణగా క్రిస్మస్ గీతాలాపన, క్యాండిల్ సర్వీస్, చిన్నారుల ఆధ్యాత్మిక సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మాసి బాలరాజు, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, బ్రదర్ తేళ్ళూరి సంజీవరావు, పాస్టర్స్ జాన్‌వరంజ్యోతి, జీవన్‌కుమార్, రాజశేఖర్, సుందర్ రాజు, సమర్పణ పాల్, తిమోతి, జీవి దాసన్న, సంతోష్‌కుమార్, నిఖిల్, పిడి దాసు, నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ కెనడి రాజు, పలువురు సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లికి లక్ష గాజులతో అలంకారము





*తల్లాడ, నవంబర్ 11 (ప్రభాతవార్త):*

తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలో స్థానిక హెచ్ పి పెట్రోల్ బంక్ ముందు వేంచేసియున్న శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో ... కార్తీక మాస శుద్ధ ఏకాదశి కార్తీక రెండవ సోమవారము ఉదయం 09 గంటలకు ఉభయ జిల్లాలలో కనీ విని ఎరుగని రీతిగా లక్ష గాజులతో ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి విశేషాలంకార దర్శనం..... ఈ కార్తీకమాసము హరిహరులకు చాలా ప్రీతికరమైనది అభిషేకప్రియ శివః అలంకార ప్రియోవిష్ణుః.. హరిహరాదులకు ఇష్టముగా పరమేశ్వరునికి ప్రీతిగా 108 మట్టి కలశములతో పంచామృత నవరస విశేష ద్రవ్యములతో స్వామివారికి విశేష రుద్రాభిషేకము... సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతములు సాయంత్రం 6 గంటల నుండి ఎంతో విశేషంగా జరిగాయి. ఈ కార్తీకమాసంలో సత్యనారాయణ స్వామి వారి వ్రతము మరియు రుద్రాభిషేకం చేయించుకునే భక్తులు ముందుగా కమిటీ వారిని సంప్రదించగలరని అర్చకులు కోరారు. భక్తులందరూ విచ్చేసి ముత్యాలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని సాయంత్రం జరిగే సత్యనారాయణ స్వామి వ్రతము . విశేష రుద్రాభిషేకము దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు.. ఈ పూజా కార్యక్రమాలు బ్రహ్మశ్రీ కంచల శ్రీ సతీష్ శర్మ నిర్వహిస్తారు.

## వైభవంగా కార్తీక ఏకాదశి ఉత్సవాలు

*కామేపల్లి, నవంబర్ 11 (ప్రభాతవార్త):*



కామేపల్లిలోని శ్రీ బాలాత్రిపుర సుందరి సహిత ఇష్టకామేశ్వరి స్వామి దేవాలయంలో కార్తీక ఏకాదశి మహోత్సవాలు సోమవారం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శివునికి ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకాలు, మహన్యాస పూర్వక ఏకాదశి ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం శివనామ ఏకాహంను ప్రారంభించారు. మహిళలు తెల్లవారుజామున ఆలయానికి చేరుకుని ధ్వజ స్తంభం, తులసికోట వద్ద శివాలయ ప్రాంగణంలో ప్రమిదలు వెలిగించి దీపారాధన చేశారు. ఈ కార్యక్రమంలో అవధూతేంద్ర భక్త మండలి అధ్యక్షులు గొట్టిపర్తి శివాజీ, నాగుబండి హన్మంతరావు, మహాంకాళి నర్సింహా గుప్తా, ఎర్ర తిరుపతిరావు, కేశగాని నాగయ్య, భైరోజు శ్రీనివాసచారి, సాంబశివరావు, నాగేష్, భాగ్యమ్మ తదితర భక్తులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం పూర్వజన్మ సుకృతం





*కామేపల్లి, నవంబర్ 11 (ప్రభాతవార్త):*

ఎంతో దీక్షతో, నిష్ఠతో అయ్యప్ప దీక్ష చేపట్టిన భక్తులకు అన్నదానం ప్రారంభించడం పూర్వజన్మ సుకృతమని ఎంతో నిష్ఠతో, అన్ని దీక్షలు కంటే అయ్యప్ప దీక్ష చాలా కఠినమని డీసీసీబీ డైరెక్టర్, కామేపల్లి మాజీ జడ్పీటీసీ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. కామేపల్లిలో ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా అయ్యప్ప స్వాములకు మంద్రు పుల్లయ్య గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన నిత్యాన్నదానంలో మల్లిబాబు యాదవ్ అన్నదానంను ప్రారంభించారు అయ్యప్ప స్వాములు మల్లిబాబు యాదవ్‌ని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.... దైవ సంకల్పం లేనిది మానవుడు వలన్ల ఏమి జరగదని, ఎవ్వరి ద్వారానో ఏదో ఒక రూపంలో పుణ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వాహకులైన 32వ, పడి గురుస్వామి మంద్రు పుల్లయ్య స్వామిని మల్లిబాబు యాదవ్‌తో పాటు అయ్యప్ప స్వాములు ఘనంగా సత్కరించారు. మకర జ్యోతి స్వరూపమైన అయ్యప్ప ఆశీస్సులతో గ్రామాలు పాడి పంటలతో పచ్చగా కళకళలాడాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఆర్నుద





బ్రహ్మం, అజ్మీర మహేందర్, రమేష్, మంద్రు మురళి, జర్పల రామారావు, హన్మంతు, బిక్షం, శీలం పుల్లయ్య, భూక్యా శ్రీను నాయక్, భూక్యా సీతారాములు, కొర్ర రాములు, అజ్మీర అర్జున్, చిన్న అభిరాం, నాగరాజు, చరణ్, అయ్యప్ప స్వాములు భారీగా పాల్గొన్నారు. అజ్మీర మహేందర్ తదితర గురుస్వాములను కూడా మేకల మల్లిబాబు యాదవ్, మంద్రు పుల్లయ్య గురు స్వామి, అయ్యప్ప భక్తులు ఘనంగా సన్మానించారు.



## తల్లాడలో సీపిఐ సభ్యత్వ నమోదు



*తల్లాడ, నవంబర్ 11, (ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడలో సీపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సిపిఐ ఖమ్మం జిల్లా నేత మద్దోజు శ్రావణ్ కుమార్ సోమవారం ప్రారంభించారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బలోపేతం చేసే విధంగా ముందుకు సాగుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడుగు, బలహీన వర్గాలను తక్కువగా చేసి చూస్తే సహించేది లేదని, పేదల జోలికి వస్తే సహించేది లేదని , పేదవాడికి నాలుగు వేళ్ళు నోట్లోకి వెళ్ళటానికి సిపిఐ పోరాటం చేస్తుందని, పేదల జోలికి వస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఒగ్గు రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శివ నాయక్, రమేష్, భరత్, సతీష్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీవనజ్యోతి భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*కామేపల్లి, నవంబర్ 11 (ప్రభాతవార్త):*

ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకంను వినియోగించుకోవాలని కామేపల్లి ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ విజయ మాధవి అన్నారు. సోమవారం బ్యాంకులో ఆమె మాట్లాడుతూ... మండలంలోని చాలా మంది నిరుపేద కుటుంబాలు భీమా పథకాలను సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం ద్వారా సంవత్సరానికి రూ. 436లు చెల్లిస్తే సహజ మరణం జరిగితే ఆ కుటుంబానికి రూ. 2లక్షలు ఆర్థిక సాయం అందుతుందన్నారు. సురక్ష యోజన పథకం ద్వారా రూ. 20లు చెల్లిస్తే ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి రూ. 2లక్షలు ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల పరిధిలోని రైతులు పంట రుణాలను రెన్యువల్ చేసుకోవాలని కోరారు. నిర్లక్ష్యం చేస్తే అధిక వడ్డీ చెల్లించాల్సి వస్తుందని తెలిపారు.




# గిరిజన జీవనోపాధి కొరకే ధరఖాస్తులు చేసుకోవాలి

**-గిరిదర్బార్‌లో ప్రభుత్వ ఉద్యోగాల కొరకు దరఖాస్తులు స్వీకరించబడవు**

**-ఐటిడిఏ పీవో బి.రాహుల్**



భద్రాచలం, ప్రభాతవార్త :

గిరిజన దర్బార్ లో స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి మాత్రమే గిరిజనులు దరఖాస్తులు చేసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగాల కొరకు దరఖాస్తులు స్వీకరించబడవని ఐటిడి ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో యూనిట్ ఆఫీసర్ల సమక్షంలో వివిధ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతానని అన్నారు. అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకర్ రుణాలు, పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుట కొరకు ,మరియు కిరాణా షాపులు, ఏఎన్ఎం పోస్టుల కొరకు, గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. అశ్వారావుపేట మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అశోక్ కుమార్ ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలో పేరు మార్పు కొరకు, చర్ల మండలం మామిడిగూడెం గ్రామానికి చెందిన చంద్రయ్య,గ్రామస్తులు గిరి వికాసం కింద బోరు కరెంటు మోటార్ కొరకు, గుండాల మండలం లింగ భూపాలం గ్రామానికి చెందిన 12 మంది గిరిజనులు పోడు భూములలో కరెంట్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, పినపాక మండలం కిష్టాపురానికి చెందిన 45 మంది గిరిజనులు తమ పంట పొలాలలో త్రీఫేస్ కరెంట్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, లక్ష్మిదేవి పల్లి మండలం లచ్చు తండాకు చెందిన పద్మ బిఎస్సి నర్సింగ్ కోర్సులో అడ్మిషన్ ఇప్పించుట కొరకు, ములకలపల్లి మండలం తిమ్మంపేటకు చెందిన సతీష్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పంట పొలాలకు నీరు అందించుట కొరకు, టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామానికి చెందిన సిరి పిడుగుపాటుకు ఎద్దు చనిపోయినందున నష్టపరిహారం ఇప్పించుట కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు దరఖాస్తులు సమర్పించారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎస్‌డిసి రవీంద్రనాథ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్ఓ భాస్కరన్, ఏవో సున్నం రాంబాబు, ఏపీఓ పవర్ ఏఈ మునీర్ పాషా, డిటిఆర్ఓఎఫ్ఆర్ లక్ష్మీనారాయణ, డిఎస్ఓ ప్రభాకర్ రావు, పివిటిజి అధికారి మనిధర్, గురుకులం ఏవో నరేందర్, హెచ్ఈఓ లింగ నాయక్, మేనేజర్ ఆదినారాయణ, జిసిసి మమత, స్వాతి, చక్రి, కళ్యాణ్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విద్యార్థినికి పరామర్శ

**-పరామర్శించిన ఆదివాసి సంఘం నాయకులు**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



గత రెండు రోజుల క్రితం దుమ్ముగూడెం మండలంలోని ఏకలవ్య మోడల్ స్కూల్లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినిని తన ఇంటి వద్ద మనస్థాపానికి గురై గడ్డి మందు సేవించింది. కాగా భద్రాచలం ఏరియా హాస్పిటలో చికిత్స కొరకు చేర్పించిన తరుణంలో సోమవారం ఆదివాసి సంఘం డివిజన్ నాయకుడు సోందె మల్లుదొర, కూరం బొర్రయ్య, తెల్లం వీరస్వామిలు పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. విద్యార్థిని అత్మాహత్యాయత్నానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈ విషయంపై ఆర్‌సిఓ స్పందన లేదని ఇటువంటి ఘటనలు జరిగిన కూడా స్పందించకపోవడం సిగ్గుచేటని వాపోయారు. పరామర్శించిన వారిలో తదితర ఆదివాసీ సంఘ నాయకులు, కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

## ఉద్యోగులపై జరిగిన దాడిపై ఖండన

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో సోమవారం ఫార్మా కంపెనీ ఏర్పాటు నిమిత్తమై ప్రజాభిప్రాయల సేకరణకు వెళ్లిన ఆ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కొడంగల్ డెవలప్మెంట్ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తదితర ఉద్యోగులపై అమానుషమైన దాడిని తెలంగాణ ఉద్యోగుల పక్షాన నల్ల బ్యాడ్జీలు ధరించి తహసిల్దార్ కార్యాలయం భద్రాచలం నందు ఉద్యోగస్తులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాసరావు,టిఎన్జీవోస్ జనరల్ సెక్రటరీ గగ్గురి బాలకృష్ణ మాట్లాడుతూ ... ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన జిల్లా కలెక్టర్, ఇతర ఉద్యోగస్తులపై కొందరు దుండగులు తీవ్రంగా దాడి చేసి గాయపరిచిన విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రజా పాలనలో భాగమైన ఉద్యోగస్తులును కంటికి రెప్పలాగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని, ఇట్టి దుశ్చర్యలుకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి చర్యలు భవిష్యత్తులో పునరావృతమైతే పెద్ద ఎత్తున ప్రతిఘటిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులు నరసింహారావు. బిక్కులాల్, గోపాలకృష్ణ, చిరంజీవి, టిఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉషా, ఈటీఎఫ్ రాజా, కనకరాజు తదితరు ఉద్యోగులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కార్తీక సోమవారం పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

కార్తీకమాసం రెండవ సోమవారం రోజున దుమ్ముగూడెం మండలంలోని పలు దేవాలయాల్లో భక్తులు పోటెత్తారు. ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల, దుమ్ముగూడెం గ్రామంలో శ్రీఆత్మారామచంద్రస్వామి వారి దేవాలయం, ముత్యాలమ్మ వారి దేవాలయం, లక్ష్మీనగరంలోని శ్రీదాసాంజనేయస్వామి వారి దేవాలయం, నడికుడి గ్రామం వద్ద కాళికామాత దేవాలయం, సీతారాంపురం గ్రామంలో వెలసి ఉన్న సంఘమేశ్వర స్వామి వారి దేవాలయం, చిన్న అరుణాచల క్షేత్రంలో భక్తులు పోటెత్తారు. ఉదయాన్నే పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానమాచరించి సమీప దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. అదేవిధంగా శివలింగాలకు అభిషేక కార్యక్రమాలు నిర్వహించి శివుని కృపకు పాత్రులయ్యారు.

## రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోంది

**-రానున్నది రామరాజ్యమే**

**-డైవర్షన్ రాజకీయాలకు కేరాఫ్ కాంగ్రెస్**

**-ఎమ్మెల్సీ తాత మధు**

భద్రాచలంటౌన్, ప్రభాతార్త :


రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోందని, రానున్నది రామరాజ్యమేనని, ప్రజలకు మంచి రోజులన్ని ముందే ఉన్నాయని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాత మధు అన్నారు. సోమవారం భద్రాచలం పట్టణంలోని స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మధు మాట్లాడుతూ ... ఖచ్చితంగా తెలంగాణలో కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని జోష్యం చెప్పారు.పాలన వదిలి పక్క రాష్ట్రాలలో ప్రచారానికి వెళ్లిన ముఖ్యమంత్రి, మంత్రులుఅసలు రాష్ట్రంలో పాలన ఉందా అని ప్రజలు ఆలోచిస్తున్నారని అన్నారు. పార్టీ నుండి వెళ్లిన ఎమ్మెల్యేలు, నాయకులు ఎందుకు వెళ్లారో అని తలలు పట్టుకుంటున్నారని,పార్టీ నుండి వెళ్లిన ఎవరిని తిరిగి బీఆర్ఎస్‌లోకి తీసుకునే ప్రసక్తే లేదని తెలియజేశారు. ప్రజలు మా వెంటే ఉన్నారని, మూసి నది అని తిరుగుతూ ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు రైతుబంధు లేదు,భీమా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతులను నమ్మించి నోట్లో మట్టికొట్టిందని దుయ్యబట్టారు.కేవలం కేసీఆర్‌ని తిట్టి పెద్దోడిని అవ్వాలని మంత్రులు చూస్తున్నారని, డైవర్షన్ రాజకీయాలకు కేరాఫ్ కాంగ్రెస్ అన్నారు.పార్టీని ముందుకు తీసుకొని ప్రజలకు రావాల్సిన హక్కుల కొరకు పోరాటం చేస్తామని,ఇచ్చిన హామీలు అమలుకు పోరాటం చేస్తామని పేర్కొన్నారు.లక్షలాది కార్యకర్తల సమూహామే గులాబీ సైన్యమని అన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో సీనియర్ నాయకులు మానే రామకృష్ణ, మండల కన్వీనర్ ఆకోజు సునిల్ కుమార్. కో కన్వీనర్ రేపాక పూర్ణ చందర్ రావు.బూర్గంపాడు సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, వల్లూరుపల్లి వంశీకృష్ణ. రామకొండారెడ్డి ,మండల నాయకులు కోలా రాజు,ఐనాల రామకృష్ణ,దానియేలు ప్రదీప్, శివ,యువరాజ్, అంబటికర్ర కృష్ణ, రమేష్, తదితరులు ఉన్నారు.




## సిరిగుండంలో సర్వే చేపట్టాలంటూ గ్రామస్తుల మొర

**-ఐటిడిఏ పీవో, ఎమ్మెల్యే, ఆర్డీవోలకు వినతిపత్రం సమర్పణ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబసర్వే దుమ్ముగూడెం మండలం నారాయణరావుపేట గ్రామపంచాయతీలో ఉన్న వలస గొత్తికోయ గ్రామం సిరిగుండంలో చేపట్టకపోవడంతో ఆ గ్రామ ప్రజలు సోమవారం భద్రాచలం ఐటిడిఏ పీవోకు, భద్రాచలం ఆర్డీవోకు, ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావులకు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకుడు సరియం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆ గ్రామస్తులు ఉన్నతాధికారులను కలిశారు. ఈ సందర్భంగా తమ గ్రామంలో కుటుంబసర్వే నిర్వహించాలని అధికారులకు విన్నవించారు. తెలంగాణలో అన్ని గ్రామాల్లో సర్వే నిర్వహిస్తుండగా ... తమ గ్రామానికి మినహాయింపు ఎందుకు ఇచ్చారని అధికారులను వారు ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... 30 సంవత్సరాలుగా సిరిగుండంలో నివాసం ఏర్పరుచుకుని జీవిస్తున్న తమకు తెలంగాణ ప్రభుత్వం వైద్యం, ఉపాధి హామీ, ఆధార్‌కార్డులు, తదితర పథకాలను అందిస్తుందని సర్వేను మాత్రం చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందని, అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లారు. భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు దృష్టికి సమస్యను తీసుకుని వెళ్ళగా చరవాణి ద్వారా దుమ్ముగూడెం తహసిల్దార్‌తో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మాట్లాడారు. దుమ్ముగూడెం తహసిల్దార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో మాట్లాడుతూ .. దుమ్ముగూడెం లొకేషన్‌లో ఆ గ్రామం లేదని తెలపడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. సిరిగుండం గ్రామ సమస్యపై ఆ గ్రామాన్ని సందర్శించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే సిరిగుండం గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఈ సమస్యపై రాష్ట్ర రెవెన్యూ మంత్రితో మాట్లాడి సమగ్ర కుటుంబసర్వే చేపడతామని ఆ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సోయం నర్సింహారావు, ఉబ్బా సీతారామయ్య, సిరిగుండం గ్రామస్తులు సవలం పుల్లయ్య, మడకం రమేష్, మడకం నందా, కొవ్వాసి ఉంగమ్మ, రామలక్ష్మి, దేవమ్మ, దేవరాజ్, మడివి చుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 11 – ప్రభాతవార్త:

భారతరత్న పురస్కార గ్రహీత, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ 136 వ జయంతి వేడుకలను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మోలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దేశ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన వ్యక్తి, పరిపాలన దక్షకుడు మోలానా అబ్దుల్ కలాం ఆజాద్ అని అన్నారు. 11 ఏళ్ల విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించి, జాతీయ విద్యా విధానం అమలు చేశారన్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఏటా నవంబర్ 11వ తేదీన జాతీయ విద్య దినోత్సవం నిర్వహిస్తున్నట్లు వివరించారు. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మైనార్టీ వర్గాల్లో మోలానా అబ్దుల్ కలాం ఆజాద్ అగ్రస్థానంలో నిలుస్తారన్నారు. రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా మరియు రాజకీయవేత్తగా అనేక సేవలందించారన్నారు. ఆజాద్ మైనార్టీ అభ్యున్నతికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు,జిల్లా అధికారులు, మైనార్టీ సంఘ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి - ప్రజావాణిలో కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 11 - ప్రభాతవార్త:



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ శాఖల వారీగా అధికారులను ఆదేశించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రైటర్ బస్తీ, కొర్లగూడెంలో నివాసం ఉంటున్న కంచం నాగయ్య రామాంజనేయ కాలనీ పరిధిలోని సైనిక్పురి నందు పల్లె ప్రగతి కోసం కేటాయించిన భూమిని కబ్జాదారులు ఆక్రమణకు చేసి ప్లాట్లుగా విభజించి అమ్ముకోవడం జరిగిందని, గతంలో పలుమార్లు ఫిర్యాదు మరియు సమాచార హక్కు చట్టం చేసినప్పటికీ సరైన సమాచారం అందలేదని, కావున ఈ విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల నిమిత్తం కొత్తగూడెం ఆర్డిఓ కు ఎండార్స్ చేశారు.. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామంలో నివాసం ఉంటున్న సాంబత్తుల షర్మిల, పాల్వంచ మండలం జగ్గు తండాలో నివాసం ఉంటున్న రాపోలు కొమరయ్య తనకున్న ఎనిమిది ఎకరాల పొలంలో నాలుగు ఎకరాలు వరి నాలుగు ఎకరాలు జామాయిల్ సాగు చేస్తున్నామని, మా యొక్క పొలముకు వెళ్లడానికి గత 80 సంవత్సరాల నుండి దారి ఉన్నదని మంగ చెరువు మంగ గుడికి జగ్గు తండా ఎర్రగుంట ప్రజలు ఈ దారినే ఉపయోగిస్తున్నారని, ఇప్పుడు కాకతీయ యూనివర్సిటీ ప్రిన్సిపల్ ట్రెంచ్ కొట్టించినారని, తమ పొలానికి పోనీయకుండా సెక్యూరిటీ గార్డ్ ని పెట్టి ఆపుతున్నారని, సమస్య పరిష్కరించాలని కోరారురు. రామవరం 12వ వార్డులో నివాసం ఉంటున్న బొంకూరి శంకర్, పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని సోనియా నగర్ లో నివాసం ఉంటున్న కందుల సరోజ, చర్ల మండలం గోగుపాక లో నివాసం ఉంటున్న నలపరాజు వెంకట సత్య నీలాద్రి వర్మ, భద్రాచలంలోని రాజుపేట కాలనీలో నివాసముంటున్న స్వర్లం ప్రసాద్ కారం బాబురావు తమ ధరఖాస్తులను అందించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా అబుల్ కలాం ఆజాద్ జయంతి

చంద్రుగొండ ప్రభాతవార్త



మండల కేంద్రం చంద్రుగొండలోనీ ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం స్వతంత్ర సమరయోధుడు భారతరత్న అబుల్ కలాం ఆజాద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన దేశం కోసం చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో నే ఎంపీడీవో బయ్యారపు అశోక్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర సర్వేలో తప్పుల దొర్లకుండా చూడండి

చంద్రుగొండ ప్రభాతవార్త



కుటుంబ సమగ్ర సర్వేలో తప్పులు దొర్ల కుండా సూపర్వైజర్లు మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిం చాలని సూచించారు తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఆయన మండల అధికారులు, సూపర్వైజర్లతో సమావేశం అయ్యారు. సర్వే జరుగుతున్న తీరును ఆయన సమీక్షించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సర్వేలో తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్యుమరేటర్లు చేస్తున్న సర్వేపై సమీక్షించాలన్నారు. వారిపై ఆజ మహీసా లో సూచనలు ఇవ్వాలన్నారు సర్వేలో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం అయ్యన్న పాలెం గ్రామంలో జరుగుతున్న సర్వే ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలోని సీఈఓ వెంట తహసిల్దార్ సంధ్యారాణి ఎంపీడీవో బయ్యారపు అశోక్ పాల్గొన్నారు

## ఆలయాల్లో కార్తీక సోమవారం పూజలు

రుద్రంపూర్, నవంబర్ 11 - ప్రభాతవార్త:

కార్తీక మాసం సందర్భంగా సోమవారం గౌతంపూర్ గ్రామంలో వెంచేసిన శ్రీ కనకదుర్గ పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో కొలువైన శ్రీ స్వయంభువ పరమేశ్వర స్వామివారి కి జరిగే రుద్రాభిషేకంలో పాల్గొన్న భక్తులు.. హర హర మహాదేవ అంటూ పరవసులైన భక్తులు మారుమోగిన ఆలయ ప్రాంగణం. ఈ సందర్భంగా భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు.

## ఏలూరి శ్రీనివాస్‌ను సన్మానించిన టీఎన్‌జీవో జిల్లా కార్యవర్గం



కొత్తగూడెం టౌన్, నవంబర్ 11 - ప్రభాతవార్త:

టీఈజేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్‌ను టీఎన్‌జీవో భద్రాద్రి జిల్లా కార్యవర్గం సోమవారం సన్మానించింది. స్థానిక కొత్తగూడెం ఫారెస్ట్ డివిజనల్ అధికారి కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీజీవో నూతన కార్యవర్గ ఎన్నికకు ముఖ్య అతిధిగా జిల్లాకు వచ్చిన రాష్ట్ర అధ్యక్షులు, టీఈజేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్‌ను టీజీవో జిల్లా అధ్యక్షులు అమరనేని రామారావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించడం జరిగింది. టీజీవో జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, కార్యదర్శి మహేష్‌లకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో ఈజీవో జిల్లా కార్యదర్శి కంచర్ల సాయి భార్గవ్ చైతన్య, రాష్ట్ర కార్యదర్శి వీరబాబు, కోశాధికారి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు రామనర్సయ్య, విజయలక్ష్మి, ఉష,నందిని, రితిష్, డ్రైవర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు వనమా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రిలో పండ్లు పంపిణీ

పాల్వంచ టౌన్, నవంబర్ 11 - ప్రభాతవార్త:

మోలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా మైనారిటీ యువత ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ భారతదేశ ప్రథమ విద్యాశాఖ మంత్రి మరియు మహోన్నత స్వాతంత్ర్య సమరయోధుడు, మోలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి పురస్కరించుకుని, మైనారిటీ యువత సమూహం ఆధ్వర్యంలో ఈ రోజు ప్రత్యేక పండ్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది, ఈ పండ్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ముస్లిం




### చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఆలయాల్లో కార్తీకమాస ప్రత్యేక పూజలు

జూలూరుపాడు ప్రభాతవార్త:



కార్తీక మాసాన్ని పురస్కరించుకొని మండలాల్లోని వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు కార్తీక మాస రెండవ సోమవారం కావడంతో పాపకొల్లులోని కాకతీయుల కాలం నాటి శివాలయంలో, కాకర్ల గుట్టపై వేంచేసి ఉన్న సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో వేకువ జాము నుండి భక్తుల రాకపోకలతో సందడి నెలకొంది ఆలయ పూజారి మధు కుమార్ శర్మ ప్రత్యేక అభిషేకాలు గోత్రనామాలు పూజలు చేశారు భక్తులు తమ మొక్కులను చెల్లించుకున్నారు శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది కాకర్ల పాలగుట్టపై వేంచేసి ఉన్న సంతాన వేణుగోపాలస్వామి ఆలయం, స్థానిక శిరిడి సాయిబాబా మందిరంలో వివిధ దేవాలయాల్లో కార్తీక సోమవారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు

## వనంలో సందడి చేసిన నాయి బ్రాహ్మణులు



జూలూరుపాడు ప్రభాతవార్త:

కార్తీక మాసం సందర్భంగా సోమవారం మండలంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణులు కార్తీక వన సమారాధన



కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఉదయం ర్యాలీగా బయలుదేరి మామిడి తోటకు చేరుకున్నారు అనంతరం పూజారి మాదిరాజు శ్రీరామచంద్రమూర్తి మంత్రోచ్ఛారణలతో వనదేవతకు ప్రత్యేక పూజలు చేశారు ఉదయం నుండి సాయంత్రం వరకు పిల్లాపాపలతో వనంలో సందడి చేశారు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు మహిళలు చిన్నారులు ఆటపాటలతో అలరించారు ఆహ్లాదకరమైన వాతావరణంలో కుటుంబ సమేతంగా ఉల్లాసంగా గడిపారు ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు కడియాల సత్యనారాయణ మండల అధ్యక్షుడు కడియాల శీను నాయకులు మాడుగుల నాగరాజు కుదురుబాక నిర్మల కడియాల నాగేశ్వరరావు సత్యనారాయణ నరేష్ బుచ్చిబాబు శ్రీనివాసరావు నాగేశ్వరరావు శేఖర్ తదితరులు పాల్గొన్నారు



మైనారిటీ యూత్ కమిటీ మరియు ఇట్టేద్హ్ కమిటీ సభ్యులు ఖలీం మజీద్ కొరెషి, ఎండ్ ఖాజా మాజహార్, ఇర్ఫాన్, ఇట్టేద్హ్ కమిటీ పెద్దలు రెహ్మాన్, రషీద్, కరీం, అహ్మద్ తదితర్లు పాల్గొన్నారు

## కేటీపీఎస్‌ను సందర్శించిన డైరెక్టర్ లక్ష్మయ్య



*పాల్వంచ టౌన్, నవంబర్ 11 - (ప్రభాతవార్త):* విద్యుత్ ఉత్పత్తికి అంతరాయ లేకుండా చర్యలు తీసుకోవాలని టీజే జనుకో డైరెక్టర్ ( థర్మల్ ) లక్ష్మయ్య ఆదేశించారు. కేటీపీఎస్ ఏడోదశ కర్మాగారాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కోల్ ప్లాంట్ లోని అన్ని డివిజన్లో సందర్శించి ఉత్పత్తికి సంబంధించి బొగ్గు నిల్వలు తదితర అంశాలన్నిటిని ఆయన సమగ్రంగా తనిఖీ చేశారు అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి విద్యుత్ ఉత్పత్తిలో ఆటంకాలు లేకుండా చూడాలని బొగ్గు రేవలు ఎప్పటికప్పుడు ఉండేలా అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని నాణ్యమైన బొగ్గు సరఫరా చేసేలా సింగరేణి అధికారులు ఎప్పటికప్పుడు సమావేశాలు కూడా నిర్వహించుకోవాలని ఆయన ఆదేశించారు.

## జాతీయ విద్యా దినోత్సవం



*పాల్వంచ టౌన్, నవంబర్ 11 - (ప్రభాతవార్త):* మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా డీఈవో వెంకటేశ్వర చారీ పాల్వంచలోని కొమ్ముగూడెం ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. అదే విధంగా పాఠశాలకు దాతలు విరాళంగా ఇచ్చిన పాఠశాల బోర్డును ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మాధవరావు, గ్రామ పెద్దలు మచ్చా శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్లకు సీఎల్ మంజూరు చేయాలని వినతి



*రుద్రంపూర్, నవంబర్ 11 - (ప్రభాతవార్త):* సింగరేణి సంస్థలో కొత్తగా నియమించబడిన జూనియర్ అసిస్టెంట్లకు క్యాజువల్ లీవ్ మంజూరు కొరకు హెడ్ ఆఫీస్ నందు డైరెక్టర్ (పా) ను కలిసి ఐఎన్టియుసి నాయకులు వినతి పత్రాన్ని అందించారు. ఎన్టియుసి జనరల్ సెక్రెటరీ త్యాగరాజు, కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరావు, కొత్తగా నియమించబడిన జూనియర్ అసిస్టెంట్ క్యాజువల్ లీవ్(దిలి) మంజూరు కొరకు మెమోరాండం ఇవ్వడం జరిగింది. వీరికి కొత్త 2023 సంవత్సరం డిసెంబర్ నెలలో రిక్రూట్మెంట్ చేయడం జరిగింది, వారిని అనివార్య కారణాలవల్ల విధుల నిర్వహణను తాత్కాలికంగా ఆపి మరల 2024 ఫిబ్రవరి ఐదవ తేదీన విధులలోకి తీసుకోవడం జరిగింది. వీరికి ఫిబ్రవరిలోనే 15 సిక్ లీవులు మంజూరు చేయడం జరిగింది, కానీ క్యాజువల్ లీవులు 11 జమ కాలేదు, సర్క్యులర్ ప్రకారం ఉద్యోగులకు జనవరి ఫిబ్రవరి నెలలో నియమించబడినట్లయితే వారికి క్యాజువల్ లీవ్ 11 జమ కావాలి, కానీ అలా జరగలేదు, వీరు ఫిబ్రవరి నెలలో నియమించబడిన కూడా వీరికి దిలి లీవులు సాంక్షన్ కాలేదు, కావున రావలసిన 11 క్యాజువల్ లీవులను వెంటనే జమ చేయగల రని ఐఎన్టియుసి ద్వారా డైరెక్టర్ (పా) కు మెమొరండం ఇవ్వడం జరిగింది. వారితో పాటు సెంట్రల్ నాయకులు ఆల్బర్ట్, అభిషేక్, సురేందర్, సిహెచ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## గిరిజన సమాఖ్య జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 11 - (ప్రభాతవార్త):*





ఇటీవల పాల్వంచ సిపిఐ కార్యాలయంలో జరిగిన తెలంగాణ గిరిజన సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తృతీయ మహాసభలో ఎన్నికైన నూతన కమిటీని సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ భవన్ నుంచి ప్రకటించారు. సమాఖ్య జిల్లా గౌరవ అధ్యక్షులుగా బానోత్ వెంకట్ (సుజాతనగర్), అధ్యక్షులుగా సొంది కుటుంబరావు (మణుగూరు), ప్రధాన కార్యదర్శిగా భూక్యా శ్రీనివాస్ (కొత్తగూడెం) ఎన్నికయ్యారు. వీరితోపాటు మరో 16మందిని కార్యవర్గ సభ్యులుగా, మరో 36మందిని కౌన్సిల్ సభ్యులుగా మొత్తంగా 55 మందితో నూతన కమిటీ ఏర్పాటైంది. ప్రధానంగా గిరిజనులకు ప్రత్యేక డీఎస్సిని ప్రకటించాలని, ఐటిడిఏలోని నిధులు కేవలం గిరిజన గ్రామాలకు, గిరిజనుల అభివృద్ధికి మాత్రమే వెచ్చించాలని, గిరిజన గురుకులాలను స్వంత భవనాలు నిర్మించాలని, పోడు సాగుచేసుకుంటున్న గిరిజనులకు హక్కు పత్రాలు ఇవ్వాలని, అంబాసత్రం భూములు సాగు చేసుకుంటున్న రైతులకు కౌలు రైతులుగా గుర్తించి, రుణాలు మంజూరు చేయాలని, రైతు భరోసా అందజేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన జిఓ 3ని పునరుద్ధరించి ఏజెన్సీలో వందశాతం గిరిజనులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మహాసభ తీర్మానించింది తెలిపారు. సమావేశంలో నూతన కార్యవర్గ సభ్యులు బానోత్ గోవిందు, భూక్య దస్రు, వెంకట నర్సమ్మ, రామారావు, నాగేశ్వర్ రావు, సతీష్, కృష్ణ, శ్రీనివాస్, గణేష్, గోవిందు, రాంచందర్, శ్రీను, నారాయణ, గౌరయ్య, దేవీసింగ్, సంపత్ కుమార్, వాసు, భిక్కులాల్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో గౌడులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

### - కలెక్టరేట్ ఎదుట గౌడ సంఘాల నాయకుల ధర్నా



*కొత్తగూడెం టౌన్, నవంబర్ 11 - (ప్రభాతవార్త):* తెలంగాణ రాష్ట్రం లో ఉమ్మడి ఖమ్మం జిల్లా నేటి భద్రాద్రి జిల్లా లో బ్రిటిష్ ప్రభుత్వం నైజాం ప్రభుత్వం నుండి అనాదిగా మన్యం లో స్థిర నివాసం ఉంటూ తాతలు ముత్తాతలు నుండి నేటి వరకు పోడు



భూమి సాగు చేస్తూ, అటవీ సంపదలు సేకరణ పై ఆధార పడి జీవనం సాగిస్తున్న గౌడులైన తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. రాజ్యాంగం ప్రకారం షెడ్యూల్ ట్రైబుల్ చట్ట ప్రకారం గెజిట్ నోటిఫికేషన్ లో ఆర్డర్ 19311932 1936,1950,1957,1976, 2014 సంవత్సరాల్లో గల చట్టాలు ప్రభుత్వం ఇచ్చిన బివి లో ఏజెన్సీ లో నివసిస్తున్న గౌడ లు ఎస్టీ అని గిరిజన కులాల జాబితా లో సీరియల్ నెంబర్ 7 లో నోమోదు చేసిన నేటికీ కుల సర్టిఫికెట్ ఇవ్వాలి అని ఏజెన్సీ గౌడ సంఘ రాష్ట్ర అధ్యక్షులు నరాటి ప్రసాద్ ప్రభుత్వం ని డిమాండ్ చేశారు. సోమవారం ఏజెన్సీలో గల గౌడులు పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించినారు తెలంగాణ పునర్విభజన చట్టం 2014 లో ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్ లో కూడా పై అంశం నమోదు చేసి ఏజెన్సీ గౌడ సీరియల్ నెంబర్ 7 లో ఉందని, మన్యం లో అనాదిగా వుంటున్న ఎస్ టి హక్కు ను అధికారులు కాలరాస్తున్నారు , ఏజెన్సీ శీగి కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చేలా తగు ఆదేశాలు ఇవ్వాలి అని 2024 కుల గణన లో ఏజెన్సీ గౌడు లకు గల కాలం లో ఎన్యుమెరేటర్స్ నమోదు చెయ్యకుండా ఇబ్బందులు పెడుతున్ననందున ఉన్న స్వీయ ధ్రువీకరణ హక్కు ను కాల రాయకుండా తగు ఆదేశాలు ఇవ్వాలి విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ పాటిల్ కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమం గౌడ సంఘ జిల్లా నాయకులు కాసుల శ్రీనివాస్, రాజు గౌడు,రావుల సోమయ్య, కొండం వెంకన్న, బొర్రా వెంకటేశ్వర్లు,రేసు ఎల్లయ్య. ఉదయ్. వెంకన్న,రాంబాబు శ్రీను, పుల్లయ్య, సైదులు, పాల్గొన్నారు.




### పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ

## వికారాబాద్ కలెక్టర్‌పై దాడిని ఖండించిన ఊకే రవి

*ములకలపల్లి, నవంబర్ 11 (ప్రభాతవార్త):*



వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న ప్రతీక్‌జైన్, సిబ్బందిపై గ్రామస్తులు గ్రామసభలో దౌర్జన్యం చేసి దాడి చేయడం హేయమైన చర్య అని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆదివాసీ సేన రాష్ట్ర కమిటి నాయకులు, న్యాయవాది ఊకే రవి అన్నారు. సోమవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఇలాంటి దాడులకు పాల్పడం అనేది సబబు కాదని భద్రాచలం ఐటిడిఏ పిఓగా ప్రతీక్‌జైన్ విధులు నిర్వహించారని చాలా లోతైన అవగాహనతో నీతి నిజాయతీగా నిబద్ధతతో రాజ్యాంగం అనుసరించి చట్టప్రకారంగా పనిచేయగల సమర్థత కలిగిన అధికారి అని అన్నారు. ఇక్కడ కూడా అనేక రాజకీయ కోణాలలో ఒత్తిడి వచ్చినా తన పని తాను చట్ట ప్రకారంగా చేస్తూ ఐటిడిఏ పరిధిలో ఉన్న యావత్ ఆదివాసీ సమాజం సగౌరవంగా చెప్పుకునేలా పరిపాలన సాగించారని అన్నారు. ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగిన పేదవారికి న్యాయం చేయగల సమర్థుడని తెలిపారు. ఓ అధికారిని రైతులు, గ్రామస్తులు సమన్వయంతో పనిచేపించాలి తప్ప ఇలాంటి తప్పుడు అవగాహనతో దాడి చేయడం అనేది సబబు కాదని అన్నారు. దీనిమీద ఏమైనా రాజకీయ కోణాలు ఉన్నాయేమోనని అనుమానంగా ఉందని కావున దీనిపై సమగ్రమైన విచారణ జరిపి దాడి చేసిన వారిని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఇదే క్రమంలో ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

## కాంట్రాక్టు కార్మికులను యాదాద్రి పవర్ ప్లాంట్‌లో ఆర్టిజన్లుగా తీసుకోవాలి




*పాల్వంచ టౌన్, నవంబర్ 11 - (ప్రభాతవార్త):* పాల్వంచ కేటీపీఎస్ లో గత 25 ఏళ్లుగా ఐడి నెంబర్ నుండి కాంటాక్ట్ లేబర్గా పనిచేసిన వాళ్లని ఆర్టిజన్లుగా ఈ యాద్రాద్రి పవర్ ప్లాంట్ లో ఆర్టిజన్లుగా తీసుకోవాలని 1535 యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్క్లబ్లో విలేకరుల సమావేశం జరిగింది ఈ. సందర్భంగా 1535 రాష్ట్ర నాయకులు వజీర్ మాట్లాడుతూ.... కొన్ని గత టిఆర్ఎస్ ప్రభుత్వం 23 వేల మంది కాంటాక్ట్ లేబర్ని ఆర్టిజన్లుగా తీసుకున్నరు. ఐడి నెంబర్ నుండి సుమారు 500 మంది ఆపారు. విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి ని గత ప్రభుత్వాన్ని పలుమార్లు వెళ్లి వినతి పత్రాలు ఇచ్చి ఎలాంటి ఆధారాలు లేక జీవనం సాగించారని ప్లాంట్లో పనిచేసే ఉద్యోగం పొందు లేక పోయారని ఆర్టిజన్లుగా గుర్తించి ఉద్యోగం కల్పించాలని వేడుకున్నామని. కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి వీరికి ఉద్యోగాలు కల్పించాలని ప్రస్తుత విద్యుత్ శాఖ మంత్రి బట్టి వారిని కలిసి వినతి పత్రం అందజేసి మిగిలిన కాంటాక్ట్ కార్మికులకు న్యాయం చేయాలని కోరాను కేటీపీఎస్ పాత ప్లాంట్ మూత పడడంతో కాంటాక్ట్ కార్మికులు ఉద్యోగం కోల్పోయి ఎలాంటి ఆధారం లేకుండా కుటుంబ పోషణ భారంగా మారిందని అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ లో ఉత్పత్తి వేగవంతంగా కొనసాగుతుండడంతో అక్కడ మ్యాన్ పవర్ అవసరం ఉందని కాంటాక్ట్ కార్మికులకు పనిచేసిన వీరిని ప్రభుత్వం గుర్తించి ఆర్టిజన్లుగా వైటిపిఎస్ లో తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీజీ జెన్కో 1535 యూనియన్ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు వజీర్, బి.బాలనరసింహారావు, నారాయణ రెడ్డి, రామకృష్ణ, వేణుగోపాల్ పాల్గొనడం జరిగింది.

# నియోజకవర్గంలో రోడ్లకు రూ.121 కోట్లు మంజూరు

**ఖమ్మం నుండి బోనకల్ వంగవీ డు**

**మీదుగా విజయవాడ రహదారి కి అనుమతి**

మధిర ప్రభాతవార్త



మధిర నియోజకవర్గంలో కొత్తగా రూ 121 కోట్లతో రహదారుల విస్తరణ పనులకు నిధులు మంజూరు చేస్తూ డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు ఇచ్చారు. రవాణా మరియు రోడ్లు భవనాల శాఖ నుండి మంజూరైన ఈ పనులకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. బోనకల్ మండలం కలకోట గ్రామం నుండి మోటమర్రి వరకు రహదారి విస్తరణ కు గాను రూ 20 కోట్లు, మధిర పట్టణంలో మధిర తూటికుంట్ల రహదారి వెంట డ్రైన్ల నిర్మాణం ఫుట్ పాత్ ల నిర్మాణం కు గాను 19 కోట్లు, మధిర నుండి నిదానపురం మీదుగా ములుగుమాడు గ్రామానికి రహదార నిర్మాణానికి 25 కోట్లు, ఎర్రుపాలెం మండలం వెంకటాపురం నుండి గట్ల గౌరారం రహదారి మరమ్మతులకు గాను రూ. 10, కోట్లు, మధిర నుండి ఎర్రుపాలెం రోడ్డు మరమ్మతులు అభివృద్ధి పనులకు గాను 18 కోట్లు, ముదిగొండ మండలం పెద మండలం నుండి వల్లభి రోడ్డు పనులకు రూ. 11 కోట్లు, నిధులను మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. ఖమ్మం వయ వంగవీడు విజయవాడ రహదారి: జిల్లా కేంద్రం నుండి సరిహద్దు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ను కలుపుతూ వాణిజ్య రాజధాని విజయవాడకు రహదారి విస్తరణ పనులతోపాటు నాలుగు లైన్ల రహదారి నిర్మాణంకు గాను ప్రతిపాదనలకు అనుమతులు మంజూరయ్యాయి. ఖమ్మం పట్టణం నుండి బోనకల్ మండల కేంద్రం మీదుగా రాయన్నపేట ను కలుపుతూ మధిర మండలంలోని వంగవీడు గ్రామం మీదుగా మధిర ప్రధాన రహదారికి అనుసంధానం చేస్తూ రెండు వరుసల రహదారి విస్తరణ పనులకు డిప్యూటీ సీఎం అనుమతులు మంజూరు చేశారు. మధిర నియోజకవర్గంలోని ముదిగొండ, చింతకాని బోనకల్, మీదుగా మధిర ఎరుపాలెం లను కలుపుతూ రహదారిని విస్తరించడంతోపాటు జిల్లా కేంద్రానికి, తక్కువ దూరంలో చేరుకునే విధంగా ఈ నిర్మాణానికి బట్టి విక్రమార్క రూట్ మ్యాప్ కు ప్రతిపాదనలు చేశారు. ప్రస్తుతం ఎర్రుపాలెం మండలం ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతి కి చేరువలో ఉండడంతోపాటు జాతీయ రహదారి కి సమీపంలో ఉండడం ఇటు ఖమ్మం పట్టణం నుండి జాతీయ రహదారికి అనుసంధానంగా రహదారులను నిర్మించడం ద్వారా మధిర ప్రాంతంలో వర్తక వ్యాపార పారిశ్రామిక వికేంద్రీకరణ తోపాటు విద్యారంగం వ్యవసాయ మోలిక రంగాల అభివృద్ధికి దోహదపడుతుందన్న ఆలోచనలో డిప్యూటీ సీఎం వ్యూహాత్మక నిర్ణయాలతో అడుగులేస్తున్నట్లు తెలుస్తుంది. దీంతోపాటు మధిర పట్టణ పరిధిలో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి కూడా ఇప్పటికే ఆయన సర్వేకు ఆదేశాలు ఇవ్వడం తెలిసిందే.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## శివాలయానికి వెండి పాదాలు బహుకరణ

బోనకల్, ప్రభాతవార్త , నవంబర్ 11:



మండల పరిధిలోని చొప్ప కట్లపాలెం గ్రామంలో ని శ్రీ మలినాథ మహా నాగ శివాలయంలో వేంచేసి ఉన్న పార్వతి అమ్మవారికి వెండి పాదుకలను గ్రామానికి చెందిన తన్నీరు రంగయ్య కూతురు అల్లుడు దొంతినేని ప్రసాద్ కళావతి దంపతులు సోమవారం అందజేశారు. వీరికి ఆలయ పండితులు వేదమంత్రాల నడుమ మంగళ వాయిద్యాలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, శివాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య సేవలు మెరుగుపరచాలి




బోనకల్: ప్రభాతవార్త

మండలంలో ప్రభుత్వ వైద్య సేవలు మెరుగుపరచాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు సహాయ కార్యదర్శి ఆకెన పవన్ లు ప్రజావాణిలో ప్రత్యేక అధికారులను సోమవారం కోరారు. మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చేందుకు కృషి చేయాలని కోరారు. టిజిఎంసి దాడులతో గ్రామీణ వైద్యులు భయభ్రాంతులకు గురవుతున్నారని, అత్యవసర పరిస్థితులలో ప్రథమ చికిత్స అందించేందుకు భయపడతున్నారని,ఎమర్జెన్సీ వైద్యసేవలు అందించేందుకు వెనుకడడంతో గ్రామీణ ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, కావునా పిహెచ్ సి నుంచి ప్రత్నామ్యాయ వైద్యసేవలు అందేందుకు కృషి చేయాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చే అంత వరకు ప్రతి రోజు సాయంత్రం 4 గంటలకు నుంచి ఉదయం 10 గంటలకు వరకు ఒక మెడికల్ అఫీసర్, ఒక నర్సింగ్ ఆఫీసర్, సహాయక సిబ్బందిగా ఒక ఈఎంటీ, ఒక ఎఎన్ఎంను నియమించి మండల ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. పేషంట్లకు చేసే రక్తపరీక్షల ఫలితాలను ఆ రోజే వారికి అందజేయాలనికోరారు. 60 సంవత్సరాలు పైబడి బిపి, షుగర్లతో బాధపడే వారికి ప్రతి నెల ఇంటి వద్దనే బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి టిబి మందులు మాదిరిగానే ఇంటి వద్దనే మందులను అందజేయాలని కోరారు. పై సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సత్వరమే పరిష్కరించాలని ప్రజావాణిలో కోరారు.

# సమగ్ర కుటుంబ సర్వే తో అన్ని వర్గాలకు మేలు: నందిని విక్రమార్క

మధిర ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే ద్వారా అనేక కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని పేర్కొన్నారు. సోమవారం మధిర క్యాంపు కార్యాలయంలో సర్వే గణాంక సిబ్బంది కి వారి కుటుంబ వివరాలను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా నందిని మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాల అందించేందుకు, బీసీలకు ఇచ్చిన హామీ మేరకు బిసి జనాభా గణనను పూర్తి చేసేందుకు ఈ సర్వే దోహదపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ వారి కుటుంబానికి సంబంధించి వివరాలను పారదర్శకంగా నమోదు చేయించుకోవాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని నందిని పేర్కొన్నారు. ప్రభుత్వం మంచి ఆలోచనతో చేపడుతున్న ఈ సర్వే ని ప్రతి ఒక్క కుటుంబానికి అనువర్తింప చేసేలా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆమె కోరారు.

## ఈహెచ్.ఐ.ఎంఎస్ సేవలకు భద్రాద్రి జిల్లా ఎంపిక

## - డీఎంహెచ్‌వో భాస్కర్ నాయక్



కొత్తగూడెం, నవంబర్ 11 - ప్రభాతవార్త:

గిరిజన గ్రామాల్లో ఆరోగ్య సేవలను మెరుగు పరచడానికి, ఆరోగ్య శ్రీ ద్వారా అందించే వైద్య సేవలను ఆన్లైన ద్వారా నమోదును చేయడానికి పైలెట్ ప్రాజెక్టుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సంగారెడ్డి జిల్లాలను ఎంపిక చేయడం జరిగింది. ఈసందర్భగా డిప్యూటీ డెరక్టర్ ఆరోగ్య కార్తీక్ రెడ్డి, కో ఆర్డినేటర్ ఆరోగ్య శ్రీ డా.మాధవరావు జిల్లా కలెక్టరేట్ సముదాయం లోని జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ తో సమావేశమయ్యారు. ఈసందర్భగా వారు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పి.హెచ్.సిల పరిధిలో ఎలక్ట్రానిక్ హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ఈహెచ్.ఐ.ఎంఎస్) సేవలను అమలు చేయాలని ,గిరిజన గ్రామాల్లోని ప్రజలకు ఆరోగ్య శ్రీ సేవలను ఆన్లైన్ ద్వారా ఎలా పొందాలో వివరించటం, మరియు వ్యాధి యొక్క లక్షణాలను నిర్ధారించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో చంద్రశేఖర్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ హరి ప్రసాద్, సలిత, డిప్యూటీ డెమో ఫైజ్ మొహిఉద్దీన్ పాల్గొన్నారు.

## జిల్లా డాక్టర్స్ అసోసియేషన్ యూనిట్ ప్రెసిడెంట్ బాలాజీ నాయక్ ఎన్నిక



కొత్తగూడెం, నవంబర్ 11 - ప్రభాతవార్త:

టిపి.హెచ్.డిఎ తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూనిట్ ప్రెసిడెంట్ అభర్థి ఎన్నిక కొత్తగూడెం ఫారెస్ట్ డివిజన్ కార్యాలయంలో జరిగింది. తెలంగాణ గవర్నమెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివారావు అధ్యక్షతన జరిగిన ఎన్నికల్లో తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూనిట్ ప్రెసిడెంట్ గా డాక్టర్ బాలాజీ నాయక్ ఎన్నికయ్యారు.

## దళితుల పట్ల పక్షపాతం వహించడం సరికాదు

## - కలెక్టరేట్ ఎదుట దళితుల నిరసన

కొత్తగూడెం టౌన్, నవంబర్ 11 - ప్రభాతవార్త:

నాడు తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన దళితులకు అండగా నిలబడి వాళ్ళ ఎదుగుదలకు ప్రోత్సహించిన సీఎం కేసీఆర్ దళితులకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి అభివృద్ధికి తోడ్పడుగా నిలిచారు.అందులో భాగంగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి స్వయం ఉపాధి పథకానికి తోడ్పాటు అందించారు. రెండో విడత దళిత బంధు నిధులు మంజూరైన ఎన్నికల కోడ్ సాకు చూపి నిధులను నిలిపివేశారు. ఎన్నికలైనా ఆ నిధులు కలెక్టర్ ఖాతాలో ఉండడం అర్హులైన దళిత లబ్ధిదారులకు అందించకపోవడంతో వెనుకబడిన దళిత కుటుంబాలు దళిత బంధు రాష్ట్ర నిర్వహణ అధ్యక్షుడు మహేష్ ఆధ్వర్యంలో కొత్తగూడెం కలెక్టరేట్ ను ముట్టడించారు. దళితుడైన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు దళితుల బాధలు తెలుసునని తన నియోజకవర్గంలో దళితులకు దళిత బంధు ఇచ్చి రాష్ట్రంలో ఉన్న దళితులను మర్చిపోయారని.గద్దెనెక్కిన తర్వాత దళితులను పట్టించుకోవడంలేదని గెలవకముందు దళితులకు ఎన్నో హామీలు ఇచ్చారని గెలిచిన తర్వాత దళితులను మరిచిపోయారని రానున్న స్థానిక ఎన్నికలలో ఈ ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చెబుతామని తెలిపారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం,నవంబర్ 11, ప్రభాత వార్త:**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలనీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ లో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ సమర్పించిన దరఖాస్తులను ఎట్టి పరిస్థితిలోనూ పెండింగ్ లో ఉంచకుండా, సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్, జిల్లా అధికారులను ఆదేశించారు. వైరా మండలం పాలడుగు గ్రామానికి చెందిన బట్టు రంగయ్య తాను కుష్టు వ్యాధితో బాధపడుతూ గతంలో వికలాంగుల పెన్షన్ పొందానని, ప్రస్తుతం వికలాంగ ధృవీకరణ సర్టిఫికెట్ గడువు ముగిసినందున ఫించన్ రావడం లేదని, తనకు సదరం సర్టిఫికెట్ , ఫించన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డిపిఎం చేయూతకు రాస్తూ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.కొణిజర్ల మండలం సాలెబంజర గ్రామానికి చెందిన బి.రాజేశ్వరి ఖమ్మంకు చెందిన శ్రీ జయ వీలాసిని డెవలపర్స్ కన్స్ట్రక్షన్ ఎండి 17 లక్షల రూపాయలు ఇవ్వాల్సి ఉందని, ఆ డబ్బులు అడిగితే గిరిజన మహిళ నైన తనను ఫోన్ లో తిడుతూ రివాల్వర్ తో చంపుతానని బెదిరిస్తున్నారని, తనకు రక్షణ కల్పించి అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటూ రావలసిన పైకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఏసిపికు రాస్తూ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వైరా మండలం గొల్లపూడి గ్రామానికి బోస్ బాబు రెవెన్యూ గ్రామం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణను ఆక్రమించి ఎయిర్టెల్ సెల్ టవర్ ఏర్పాటు చేస్తున్నారని



ఫిర్యాదు చేయగా, జిల్లా విద్యా శాఖ అధికారికి పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. బోనకల్ మండలం పెద్దబీరపల్లి గ్రామానికి చెందిన పి. సుమిత్ర సర్వే నెంబర్ 575 లో ప్రభుత్వం సుమారు 40 మందికి అసైన్ పట్టాలు పంపిణీ చేసిందని, అందులో తనకు 2 ఎకరాలు కేటాయించిందని, పట్టా పాస్ పుస్తకం కూడా ఉందని, తన భూమిలో 20 గుంటల భూమిని నాగబోయిన రమాదేవి ఆక్రమించిందని, ఆ భూమి తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతకుముందు మోలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన మైనార్టీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మోలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ ప్రజావాణి, మైనార్టీ సంక్షేమ దినోత్సవ కార్యక్రమాల్లో డిఆర్వో రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# ఘనంగా మైనారిటీ డే మరియు జాతీయ విద్యా దినోత్సవం

**రఘునాథపాలెం నవంబర్ 11 ప్రభాత వార్త**

ప్రముఖ విద్యావేత్త, న్యాయ నిపుణులు మరియు అంతర్జాతీయ అవార్డు గ్రహీత మహమ్మద్ అసద్ గారు, జిల్లా మైనారిటీ అధికారి కే. సత్య నారాయణ మరియు ప్రిన్సిపల్ ఎం. జె. అరుణ కుమారి గారు ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. అసద్ గారు విద్యార్థులు ఉద్దేశించి తార్కిక ఆలోచన పెంచుకోవాలి అప్పుడే అభివృది లోకి వస్తారు అని చెప్పిరు. కే. సత్య నారాయణ గారు మెస్ చార్జీలు, కాస్మొటిక్స్ 40 ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి పెరిగింది అని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తెలియజేశారు. ప్రముఖులు అందరూ



ఆజాద్ గారు దేశానికి అలాగే విద్యావ్యవస్థకు చేసిన కృషిని విద్యా ఆవశ్యకతను, వారి విలువైన సందేశాన్ని విద్యార్థులకు తెలిపి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్య ద్వారా పేదరికం విముక్తి. రాష్ట్ర వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వరరావు

### యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలి

### మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో మంత్రి తుమ్మల, జిల్లా కలెక్టర్



**ఖమ్మం, నవంబర్11, ప్రభాత వార్త :**

విద్య ద్వారానే పేదరికం నుంచి శాశ్వత విముక్తి లభిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మంలోని తెలంగాణ అల్ప సంఖ్యాకుల గురుకుల విద్యా సంస్థల (పాఠశాల, జూనియర్ కళాశాల) ఆధ్వర్యంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మైనారిటీ వర్గాలలో ఆడ పిల్లలను బడికి పంపించాలంటే ఇబ్బంది పడే రోజుల నుంచి మన పిల్లలను చదివిస్తే తప్ప భవిష్యత్తు ఉండదు అని భావించే వరకు, పెద్ద ఎత్తున అన్ని కులాలు, మతాల వారు కలిసి విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తరువాత మొట్ట మొదటి ప్రధాని నెహ్రూ నాయకత్వంలోని క్యాబినెట్ లో మోలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, ఆయన పుట్టిన రోజును జాతీయ విద్యా దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యపై అధికంగా శ్రద్ధ వహించిందని అన్నారు. ప్రపంచంతో పోటీపడే సమయంలో మన దేశం ఆశించిన స్థాయిలో విద్యలో ప్రగతి సాధించలేదని, మానవ వనరులకు సంబంధించిన విద్య, వైద్యం పక్కాగా అమలు చేయకుంటే భవిష్యత్తు తరాలు నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని, దీనిని గమనించి ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతిష్టాత్మకంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు.యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను నిర్మించేందుకు కలెక్టర్ అనువైన స్థలాన్ని అందించారని, దీనిని వేగంగా నిర్మించుకొని పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య అందిస్తామని అన్నారు. మనకు కేటాయించిన స్థలం లెవెలింగ్ పనులు త్వరగా ప్రారంభించాలని, రాష్ట్రంలోనే మొట్టమొదటిగా ఖమ్మం యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను పూర్తి చేయాలని, భవన నిర్మాణ పనులు జూన్, జూలై నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఒక ఆశయాన్ని ఏర్పాటు చేసుకోవాలని, గొప్ప స్థాయికి చేరుకోవాలని విద్యార్థుల సంకల్పాన్ని నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని అన్నారు. గతంలో ప్రభుత్వాలు డైట్ చార్జీలు పెంచకపోవడం వల్ల కొంత ఇబ్బంది జరిగిందని, దీనిని గమనించి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్న డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని మంత్రి తెలిపారు.ఖమ్మం జిల్లాలో ఉన్న వివిధ వర్గాల రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ అక్కడ ఏవైనా లోటు పాట్లు ఉంటే వెంటనే సవరిస్తూ పిల్లలకు అవసరమైన సౌకర్యాలు కల్పించే విధంగా కృషి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మోలానా అబుల్ కలాం ఆజాద్ గారి జ్ఞాపకార్థం మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన తొలి నాళ్లలో మతం, కులం పేరుతో విడగొట్టాలని ప్రయత్నం చేశారని, దేశం రెండుగా విడిపోతున్న సమయంలో వేల సంవత్సరాల నుంచి అందరం కలిసి ఉన్నామని, మతం పేరుతో విడదీయవద్దని చెప్పిన మహనీయులు మోలానా అబుల్ కలాం అని కలెక్టర్ తెలిపారు. స్వాతంత్రం వచ్చిన తరువాత తొలి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసి, పేదరికం విద్యతో మాత్రమే దూరమవుతుందని భావించి ప్రతి పేదవాడికి విద్య అందే దిశగా చర్యలు తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కస్తాల సత్యనారాయణ, జిల్లా మైనారిటీ విద్యా సంస్థల ప్రిన్సిపాల్ సీత మహాలక్ష్మి, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, టీచర్లు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# మలీదు జగన్‌కు నివాళులు అర్పించిన తుమ్మల

**ఖమ్మం కార్పోరేషన్, ప్రభాతవార్త :**

మూడవ డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్ దశదిన కార్యక్రమం సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి సంతాప సభలో పాల్గొన వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాదు రమేష్ రెడ్డి, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, సైదులు, భూక్యా భాష, కొపర ఉపేందర్ జిల్లా, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# మైనర్ బాలిక అదృశ్యంపై కేసు నమోదు

**క్రైమ్ ఖమ్మం నవంబర్ 11 ప్రబాత వార్త:**

ఖమ్మం నగరంలోని ఎస్బిఐ ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్న మైనర్ బాలిక అదృశ్యంపై సోమవారం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు వివరాలు ఇలా ఉన్నాయి. ఖానాపురం హవేలీ పోలీసులు కథనం ప్రకారం మహబూబాద్ జిల్లా దంతాలపల్లి మండలం బీర్ శెట్టి గూడెం గ్రామానికి చెందిన 19 ఏళ్ల విద్యార్థిని ఎస్ బి ఐ టి కళాశాలలో చదువుతున్న ఆమె ఇంటికి వెళ్లడానికి అనుమతి కావాలని తండ్రి కాలేజ్ యాజమాన్యంతో ఫోన్లో అనుమతి తీసుకొని బయటకు వెళ్ళింది, ఇంటికి వెళ్తానని చెప్పి కాలేజీ నుండి బయటకు వచ్చిన సదరు బాలిక ఇంటికి రాకపోయేసరికి తండ్రి కాలేజీకి వెళ్లి వారిని అడగగా ఇంటికి వెళ్తానని చెప్పిన తన కూతురు ను ఎంత వెతికినా ఆచూకీ తెలియలేదు తండ్రి ఆలేటి రవీందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# సిసిఆర్బి ఎసిపిగా రవీందర్ రెడ్డి



**క్రైమ్ ఖమ్మం నవంబర్ 11ప్రభాత వార్త:** ఖమ్మం సీ సిఆర్బి ఏసీపీగా పి రవీందర్ రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కమీషనర్ సునీల్ దత్తును మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను బహుకరించారు

# అదనపు డీసీపీగా కుమారస్వామి



**క్రైమ్ ఖమ్మం నవంబర్ 11 ప్రభాతవార్త :**

ఖమ్మం జిల్లా ఆర్మీ రిజర్వుడు అదనపు డీసీపీగా సిహెచ్ కుమార స్వామి నియమితులయ్యారు, ఈ మేరకు సోమవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్తును మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించి బాధ్యతలు స్వీకరించారు

# మాజీ సర్పంచ్ తమ్మిన్ని నాగేశ్వరావును పరామర్శించిన మంత్రి తుమ్మల



**రఘునాథపాలెం నవంబర్ 11 ప్రభాతవార్త :**

చింతగుర్తి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తమ్మిన్ని నాగేశ్వరరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో చికిత్స పొంది ఇంటి వద్ద ఉన్న నాగేశ్వరరావుని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు ఆరోగ్య పరిస్థితిని మంత్రి అడిగి తెలుసుకున్నారు. నాగేశ్వరరావును పరామర్శించిన వారిలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, చింతగుర్తి నాయకులు కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశ విద్యాగని మౌలానా, అబుల్ కలాం ఆజాద్

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్**

**- ఘనంగా మౌలానా 136వ జయంతి వేడుకలు**

*ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:-*
భారతదేశ తొలి విద్యాశాఖామంత్రి,భారతరత్న భారత దేశ విద్యాగని మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ కొనియాడారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో మౌలానా 136వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు జావేద్, మాజీ శాసన మండలి సభ్యులు పొట్ల నాగేశ్వరరావు మరియు శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మౌలానా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత జాతీయోద్యమంలో ప్రముఖ పాత్ర వహించారని గుర్తు చేశారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1888 నవంబర్ 11న మక్కాలో జన్మించారని తెలిపారు. ఆయన తన 12వ 'ఏట నైరంగ్-ఎ-ఆలం' పత్రికను వెలువరించారనిఆయన 13వ ఏటన అద్భుత సాహిత్య విమర్శను సృజియించి విద్యాగని, సలక్షణ శోభితుడు, మహాకవి, సాటిలేని విద్వాంసుడుగా ప్రశంసలందుకున్నారని కొనియాడారు.1904లో జరిగిన అఖిల భారత ముస్లిం విద్యాసదస్సులో, అఖిల భారత ముస్లిం పత్రికా సంపాదకుల సమావేశాల్లో పాల్గొనటంతో ఆజాద్ ప్రజా జీవితంలో ప్రవేశించారని అన్నారు.తొలుత ముస్లిం లీగ్ ఆలోచనలతో బయలుదేరిన ఆయన పరాయి పాలనకు స్వస్తి పలకాలంటే సాయుధ పోరాటమే శరణ్యమని భావించి పలు విప్లవ సంఘాలను ఏర్పాటు చేశారన్నారు. అనంతరం జావేద్ మాట్లాడుతూ 1920 జనవరిలో మహాత్మాగాంధిని కలుసుకున్నాక తన విప్లవ బాటను వీడి అహింసా మార్గం చేపట్టారు. ఖిలాఫత్ సహాయ నిరాకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనటం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారని అన్నారు. 1927లో కాంగ్రెస్-ముస్లిం లీగ్‌ల మధ్య ఏర్పడిన సయోధ్యకు మౌలానా తోడ్పడ్డారు. 1939లో మరోసారి కాంగ్రెస్ అధ్యక్ష పదవి చేపట్టి 1948లో స్వాతంత్ర్యం లభించేంత వరకు ఆ పదవి నిర్వహించిన మౌలానా ఆజాద్ చరిత్ర సృష్టించారని తెలియజేశారు. హిందూ ముస్లింల మధ్య ఐక్యత కోసం తీవ్రంగా కృషి చేస్తున్న మౌలానా 'స్వరాజ్యం' సాధన కంటే ఈ దేశంలోని హిందూ ముస్లింల ఐక్యతను సాధించడం అత్యంత ప్రధానమని ప్రకటించారని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో గాంధీజీ ఒత్తిడి మీద 1947 జనవరి 15న ఆయన విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని అన్నారు. విద్యాశాఖ మంత్రిగా విలక్షణమైన విద్యా ప్రణాళికలను అమలుచేశారని గుర్తు చేశారు. ఈనాడు అగ్రగామిగా వెలుగొందుతున్న అకడమిక్ - సాంకేతిక విద్యా సంస్థలకు మౌలానా ఆజాద్ పునాదులు వేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రఘునాథపాలెం మండల అధ్యక్షులు భూక్యా బాలాజి నాయక్,కార్పొరేటర్ రాపర్తి శరత్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, జిల్లా మైనారిటీ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, నగర మైనారిటీ అధ్యక్షులు షేక్ అబ్బాస్ బేగ్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న,ఖమ్మిడి శ్రీనివాస్ యాదవ్,నాయకులు నూకారపు వెంకటేశ్వర్లు, రజి భాయ్, వాసీం, సంపటం నరసింహరావు, మహమూద్, ఫరీద్ ఖాద్రి, భూక్యా సురేష్ నాయక్, బెజ్జం గంగాధర్, రియాజ్, పర్వత శ్రీను,ఐఎన్‌టియుసి రాములు, దామా స్వరూప,చల్లా ప్రతిభారెడ్డి, చంద్రిక, లక్ష్మి,బందేల నాగార్జున, పోశం అప్పారావు, రమణ తదితర నాయకులు పాల్గొన్నారు.






## వైయస్ఆర్‌నగర్ 8వ డివిజన్ మహిళ కాంగ్రెస్ కార్యకర్తకు సంతాపం

*ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 11, ప్రభాతవార్త:-*
నగరంలో ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించిన వైయస్ఆర్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ మహిళ కార్యకర్త చింతల సుజాతకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సోమవారం ఇంటికి వెళ్లి సందర్శించారు. ఈ సందర్భంగా సుజాత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సుజాత కుటుంబ సభ్యులకు పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు, మానుకొండ రాధాకిశోర్, దొబ్బల సౌజన్య, దుద్దుకూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## కార్పొరేటర్ జగన్ సేవలు మరవలేనివి

*ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 11, ప్రభాతవార్త:*
అనునిత్యం ప్రజల మధ్యనే ఉంటూ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా పని చేసేవాడని అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరమని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం బల్లేపల్లిలో జరిగిన స్వర్గీయ మలీదు జగన్ సంతాప సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ 2013 నుంచి 2024 వరకు జగన్ రాజకీయంగా తనతోనే ఉన్నాడని తన పక్కన ఉన్న ఐదుగురిలో జగన్ ఒకడన్నారు.ఎన్ని రోజులు బ్రతికి ఉన్నాము అన్నది కాదని సమాజం కోసం ఏమి చేశామన్నది ముఖ్యమన్నారు.ఈనాడు వేలాదిమంది ప్రజల హృదయాల్లో జగనన్న చిరస్థాయిగా నిలిచిపోతాడన్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు మార్కెట్ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, దేవ్ సింగ్ దీప్లా నాయక్, దిరిశాలచిన్న వెంకటేశ్వర్లు, మాజీ ఆత్మ చైర్మన్ బోయినపల్లి లక్ష్మణ్, పాపదపల్లి మాజీ సర్పంచ్ దుంపటి నగేష్, పాపటపల్లి మాజీ సర్పంచ్ భూక్య లాలు, మాజీ ఎంపీటీసీ బీమా, వి. వెంకటాయపాలెం ఎంపీటీసీ హనుమంతరావు, బండి నాగేశ్వరరావు, శివయ్య, బోయిన వెంకట నరసయ్య ప్రసాద్ ఇతర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.



## శుద్ధ దశమి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు

**- భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు**

*ఖమ్మం కల్చరల్, నవంబర్ 11, ప్రభాతవార్త:-*
నగరంలోని శివాలయాల్లో కార్తీక శుద్ధ దశమి సందర్భంగా సోమవారం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్థానిక గుంటు మల్లేశ్వరస్వామి దేవస్థానంలో తెల్లవారు జామున 4గంటల నుండి స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. దేవాలయంలోని సుబ్రమణ్యేశ్వరస్వామి పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు జరిపారు. గోపూజ, లక్ష్మి గణపతి పూజలు నిర్వహించారు. కాల్వోడ్డు సత్యనారాయణ సహిత వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయస్వామి వారికి నవకళాభిషేకం భక్తిప్రపత్తులతో నిర్వహించారు. కార్తీక శుద్ధ ఏకాదశి సందర్భంగా నగరంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడింది. భక్తి శ్రద్దలతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శివనామ స్మరణతో ఆలయం కిక్కిరిసింది.భక్తులంతా భోళాశంకరుని నామాన్ని స్మరించారు. గుంటుమల్లేశ్వర స్వామి ఆలయ ఇఒ చిందూరు రామకోటేశ్వరరావు,పూజారులు దాములూరి వీరభద్రశర్మ, దాములూరి కృష్ణశర్మలు,రామారావు,సత్యనారాయణ సహిత వీరా ంజనేయ స్వామి అర్చకులు ఎస్.బి. కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు జరిపారు. సత్యనారాయణ సహిత వీరా ంజనేయ స్వామి ధర్మకర్తమండలి బచ్చు మురళీకృష్ణ, చల్లా సత్యనారాయణ,గుండు లక్ష్మీనారాయణ ఆకుల మల్లికార్జునరావు, కాల్వోడ్డు ఆంజనేయ స్వామి మేనేజర్ బి.రామచంద్రమూర్తి, సభ్యులు చల్లా సత్యనారాయణ, రంగరాజు ఊర్మిళ, అర్చకులు కృష్ణమాచార్యులు, కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయం ఆలయ పూజారులు పార్వతీశంశర్మ, రామాలయం ధర్మాధికారి రామకిషన్‌రావు, కార్యదర్శి కిషోర్ గుప్తా, అర్చకులు నరహరి కౌశికచార్యులు, దేవాలయ సిబ్బంది దీపక్,ఉపేందర్,కృష్ణ,ద్వారకామాయి షిర్డి సాయి సేవాశ్రమము అధ్యక్షులు కటకం చిన హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి కొడుమూరు లక్ష్మణమూర్తి,కోశాధికారి తుళ్ళూరు మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులు కోసం ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించిన ఇంచార్జి కమిషనర్

**వరద బాధితుల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలి**

**బాధితుల సందేహాలను నివృత్తి చేసేలా చర్యలు చేపట్టాలి**

*ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 11, ప్రభాత వార్త:-*
నగరంలోసోమవారం ప్రజావాణి సందర్భంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏసిఎల్‌బి ఇన్చార్జి కమిషనర్ డా.పి .శ్రీజ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వరద బాధితులు కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి వారి సందేహాలను నివృత్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఇలా వచ్చిన వాళ్లే మరలా వచ్చేలా ఉండవద్దని వారి సమస్య ఏమిటో వారికి వివరించి పంపించాలని ఒకవేళ వారి దగ్గర నుంచి తీసుకున్నటు వంటి సమాచారంలో ఏమైనా తప్పులు ఉన్నాయా అనేది పరిశీలించి తప్పులు ఉన్న ఎడల వాటిని సరిచేసి తక్షణమే వాటిని బ్యాంకు అధికారులకు పంపించి వారి ఖాతాలో జమ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.ప్రతిరోజు ప్రత్యేక కౌంటర్లలో తప్పనిసరిగా ఉద్యోగస్తులను ఉంచి వారికి సమాధానం చెప్పేలా చూడాలన్నారు. కౌంటర్లలో ఉన్నవారు సమాధానం చెప్పకుండా వచ్చిన వారందరిని పైన చెక్ చేస్తారు వెళ్లండి అని చెప్తున్నందున వారిని పిలిచి వారి సమస్య ఏంటో వారికి వివరించాలని చెప్పడం జరిగింది తప్పించుకునే ధోరణిలా పని చేస్తే చర్యలు తీసుకుంటానన్నారు.వీడియోస్ కాలనీ నుంచి ఒక దరఖాస్తుదారుడు తమ ఇంటిదగ్గర ఒక భవనాన్ని నిర్మిస్తునారు.ఆ భవనం నిర్మిస్తున్నటు వంటి వారు డ్రైనేజ్ పైపుని కాలువలోకి డైరెక్ట్‌గా వేసి వాడుతున్నందున దుర్వాసన వస్తుందని వారికి ఎన్ని సార్లు చెప్పిన వినటం లేదని చెప్పగా తక్షణమే సానిటరీ సూపర్వైజర్ పిలిపించి మీరు వెళ్లి అదేమిటో పరిశీలించి తక్షణమే చర్యలు చేపట్టాలని అక్కడివారికి జరిమానా విధించాలని ఆదేశించడం జరిగినది కమిషనర్ గారి ఆదేశానుసారం సూపర్‌వైజర అక్కడకు వెళ్లి అక్కడ వారికి 4000 జరిమానా విధించడం జరిగినది.శ్రీనగర్ కాలనీలో మూడో లైన్ లో తమకి మున్సిపల్ నీటి కళాయి కనెక్షన్ లేదని కంప్లైంట్ ఇవ్వగా అక్కడికి వెళ్లి పరిశీలించి వారి సమస్య ఏంటో చూసి పరిష్కరించాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించడం జరిగినది చర్చి కాంపౌండ్ ఏరియాలో చెట్టు పడిపోయే స్థితిలో ఉందని ఒక ఇంటి యజమాని కమిషనర్‌కు చెప్పగా డి.ఆర్.ఎఫ్ సిబ్బందిని పంపించి పరిశీలించి చెట్టు కొమ్మలు తీస్తే సరిపోతుందా లేక చెట్టును కూడా తొలగించాలా చూసి ఆ సమస్యని పరిష్కరించాలని అసిస్టెంట్ కమిషనర్ వారికి చెప్పడం జరిగినది








# ధాన్యం కొనుగోలు సాఫీ జరిగేలా ప్రభుత్వ చర్యలు

**-మణుగూరు మండలంలో ధాన్యం నుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్11:*



ధాన్యం కొనుగోలు సాఫీగా సాగేలా రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటుదని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండలం రామానుజవరంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. అన్ని రకాలుగా రైతులకు మేలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్నాయన్నారు. పంటలకు కేంద్రం మద్దతు ధర ప్రకటిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ వంటలను కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వ రూ. 30 వేల కోట్లు కేటాయించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి జీవో నెంబర్ 17 ప్రకారం 33 రకాల ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. పినపాక నియోజకవర్గంలో పీఏసీఎస్, జీసీసీ, ఐకేపీ, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతులు దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని అన్నారు. ధాన్యం అమ్మిన రైతులకు త్వరగా డబ్బులు వచ్చేలా అధికారులు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీవో సయ్యద్ కుర్షిద్ మీయా, డీఎస్‌వో రుక్మిణి, నోడల్ ఆఫీసర్ సుజాత,మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏడీఏ తాతారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు దొండేటి రామ్మోమన్‌రావు, సీఈవో జ్ఞానదాసు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అప్రెంటీస్ మేళా విజయవంతం

**-మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్11:*




మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో నిర్వహించిన నేషనల్ అప్రెంటీస్ మేళా విజయవంతమైనట్లు ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ తెలిపారు. ఆయన సోమవారం మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో నిర్వహించిన నేషనల్ అప్రెంటీస్ మేళా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఐటీఐ పూర్తి చేసిన విద్యార్థులు తమ నైపుణ్యతను పెంచుకునేందుకు అప్రెంటీస్ తప్పని సరిగా చేయాలన్నారు. అప్రెటిఈస్ మేళాకు 50 మంది విద్యార్థులు హాజరుకాగా 26 మంది విదార్థులు ఎంపికైనట్లు తెలిపారు. కృష్ణసాగర్ ఐటీఐ ప్రిన్సిపాల్ ధర్మాచారి, టీవో రవి, ఏటీవోలుజీవీ కృష్ణారావు, యం.శ్రీనివాసరావు, యం. ర్సయ్య, వేణుగోపాల్ నాయుడు, వీఎల్ఆర్ కంపెనీ చెందిన ధర్మ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేను పరిశీలించిన అధికారులు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్11:*



మణుగూరు మండలంలో సోమవారం తహసీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరాలు పర్యటించి సమగ్ర ఇంటింటి సర్వేను పరిశీలించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో జరుగుతున్న సర్వే విధానాన్ని పరిశీలించిన్నట్లు, సర్వే ప్రశాంతగా జరుగుతున్నట్లు వారు తెలిపారు.

## నల్లబ్యాడ్జీలతో నిరసన ఆందోళన

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్11:*



వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్‌పై జరిగిన దాడికి నిరసనగా సోమవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వి.రాఘవరెడ్డి ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ఆందోళన నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖడించారు. ఈ దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేశారు, ఈకార్యక్రమంలో టీజీటీఏ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వాలీబాల్ కిట్ పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్11:*



మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ఖమ్మంతోగు, బుగ్గ యువకులకు వాలీబాల్ కిట్‌ను ఎస్సై మేడా ప్రసాద్ అందజేశారు. పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో అప్రమత్తంగా ఉండాలి

**వరంగల్ మల్టీ జోన్ ! ఐజి చంద్రశేఖర్ రెడ్డి**

**ఇ బయ్యారం పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ**

*ప్రభాతవార్త,పినపాక, నవంబర్ 11.*



ఏజెన్సీలో కమ్యూనిటీ పోలీసింగ్ ను ప్రోత్సహించాలని.నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,గోదావరి తీర ప్రాంతాలలో నిఘా వ్యవస్థను మరింత పెంచాలని వరంగల్ మల్టీ జోన్ 1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి స్థానిక పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్ ను సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఆయన స్థానిక పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించిన ఆయన ఆహ్లాదకరంగా ఉండటంతో సిఐ వెంకటేశ్వరరావు,ఎస్ఐ రాజకుమార్ లను ఐ జి చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు. అనంతరం స్థానిక పోలీస్ అధికారులతో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న పోలీస్ స్టేషన్ ల పరిధిలో గల స్థానిక ప్రజలతో కమ్యూనిటీ పోలీసింగ్ ను ప్రోత్సహిస్తూ గిరిజన గ్రామాలలోని యువత చెడు వ్యసనాలకు, అసాంఘిక కార్యకలాపాల వైపు వారి దృష్టి మరలకుండా మంచి పౌరులుగా సమాజంలో ఎలా నడుచుకోవాలో యువతకు అవగాహన కల్పిస్తూ,విద్య,ఉపాధి మార్గాల వైపు నడుచుకునేలా వారికి సహాయ,సహకారాలు అందించాలని ఆయన సూచించారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా వ్యవస్థను పటిష్ఠ పరచాలని సూచించారు. కార్యక్రమంలో ఏడూళ్ళ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వి వెంకటేశ్వర రావు, సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు రెడ్‌క్రాస్ సొసైటీ చేయూత

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలం లచ్చిగూడెం గ్రామంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన మిడియం రాజేష్, మిడియం సవిత కుటుంబాలను భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు సోమవారం పరామర్శించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వారి సహకారంతో బాధిత కుటుంబానికి ఇంటి సామగ్రి, నిత్యావసర సరుకులు, కొంత నగదును ఎమ్మెల్యే చేతులమీదుగా అందించారు. ప్రభుత్వ పరంగా వచ్చే సహాయాన్ని త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టనున్నట్లు బాధిత కుటుంబానికి ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, సూర్యనారాయణ, నాగేశ్వరరావు, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రజెండా పేద ప్రజలకు అండ

**ఎస్.కె సాబీర్ పాష,**

**సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి**

**బి అయోధ్య**

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**

*కరకగూడెం, ప్రభాతవార్త*




పేద ప్రజలు ఉన్నంతవరకు వారి హక్కుల కోసం సిపిఐ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందని అధికారం ఉన్నా లేకున్నా పేద ప్రజల పక్షాన వారికి అండగా నిలుస్తుందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి .అయోధ్య పిలుపునిచ్చారు ..సోమవారం కరకగూడెం మండల పరిధిలోని చొ ప్పాలా గ్రామంలో సిపిఐ మండల అధ్యక్షులు వంగరి సతీష్ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్కే సాబీర్ పాష హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కమ్యూనిస్టు ఆవిర్భవించి వంద సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా ప్రతి గ్రామంలో సిపిఐ జెండా తోరణాలు ఎగురవేయాలని ,పార్టీ ప్రజాసంఘాల నిర్మాణం మహిళలు విద్యార్థులు, యువకులు నూతన కమిటీల నిర్మాణం చేపట్టాలని , పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ..కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను క్రోడీకరించి నాలుగు చట్టాలుగా తయారు చేసిందని దీనివలన ఎన్నో సంవత్సరాలుగా పోరాటం కొనసాగించి తయారు చేసుకున్న 44 చట్టాలను ప్రభుత్వం తూట్లు పొడిచిందని వారు ఆరోపించారు ఇది కార్మికులకు అన్యాయం అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ కంపెనీలకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ..పోస్టల్ ,రైల్వే, బొగ్గు ఇలా ఒక్కొక్కటిగా ప్రైవేట్ పరం చేస్తూ నారని వారు ఆరోపించారు.సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏమైందని ఆరోపించారు.ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడేవామపక్ష ,ప్రజా తంత్ర, ప్రజాస్వామ్యవాదులపై కేంద్రం కావాలని కుట్రపూరితంగా కేసులలో ఇరికిస్తున్నారని వారు అన్నారు. .....ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజాస్వామ్య హక్కుల కోసం మనమందరం ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారుసిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య మాట్లాడుతూ.... పేద ప్రజల హక్కుల కోసం ఎర్రజెండా నిరంతరం పనిచేస్తుందని కులం, మతం, ప్రాంతం లేకుండా, అంతా ఐక్యమత్యంగా అన్నదమ్ముల జీవించాలని, మన హక్కుల కోసం మనమే పోరాటం కొనసాగించాలని మీకు అండగా కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు పనిచేస్తుందని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని డిసెంబర్ 26న పార్టీ పుట్టి వంద సంవత్సరాల అయిన సందర్భంగా సిపిఐ శత జయంతి ఉత్సవాల్లో ఘనంగా నిర్వహించాలని దీనికి మీరందరూ పాల్గొనాలని ఆరు పిలుపునిచ్చారు. సిపిఐ పినపాక నియోజకవర్గం కార్యదర్శి సారెడ్డి పుల్లారెడ్డి ,జిల్లా కార్యవర్గ సభ్యురాలు మున్న లక్ష్మీ కుమారి, ..జిల్లా సమితి సభ్యులు గద్దం మనోహరాచారి, పినపాక మండల కార్యదర్శి పద్మనాభ రాజు, గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు బాడిశ సతీష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి, సిపిఐ సీనియర్ నాయకులు బోడ ముత్తయ్య, తదితరులు హాజరైనారు.

# సిపిఐ శతజయంతి ఉత్సవాలను వాడ వాడలా జరుపుకుందాం

ఇల్లందు టౌన్, ప్రభాతవార్త:

సిపిఐ ఏడాది తో వంద సంవత్సరాల లో అడుగు పెడుతున్న సందర్భంగా పార్టీ నాయకత్వం శత దినోత్సవ వార్షికోత్సవాలు వాడవాడలా ఘనంగా జరుపుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె సారయ్య పిలుపునిచ్చారు. స్థానిక విఠల్ రావు భవన్ నందు సిపిఐ ఇల్లందు పట్టణ సమితి సమావేశం బొల్లి కొమరయ్య గారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె సారయ్య సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్ ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడుతూ పేద ప్రజల పోరాట పోరు పతాక కష్ట జీవులకు అండ సిపిఐ పార్టీ అని వచ్చే డిసెంబర్ 26న సిపిఐ వంద వ సంవత్స ములో అడుగు పెడుతున్న సంధర్భంగా పండగల జరగాలని అన్నారు. భారత దేశం లో




జమిలి ఎన్నికలు తీసుకురావడం తో పాటు కులాల మధ్య చిచ్చు పెడ్తూ ప్రధాని పాలన కొన సాగిస్తున్నాడని అన్నారు. ఒక్కొక రాష్ట్రం లో ఒక్కో ఎన్నికల విధానం ఉన్నప్పుడు జామిలి ఎన్నికలు ఎలా సాధ్యం అవుతుందని ప్రశ్నించారు. అధ్యక్ష తరహా ఎన్నికల ద్వారా అన్ని రాష్ట్రాలను తమ చెప్పు చేతల్లోకి తీసుకుందామని కుట్ర చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఉప చట్టం పేరిట తప్పుడు కేసు లు పెట్టి ప్రశ్నించే గొంతు లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రొఫెసర్ సాయి బాబా మరణం ముమ్మాటికీ రాజ్య హత్యే అని అన్నారు. దేశం లో రోజురోజుకి నిత్యావాసారాల ధరలను పెంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఐ పట్టణ సమితి సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి జిల్లా సమితి సబ్యులు యండి నజీర్ అహ్మద్, సిపిఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్ రావు, ఉపాద్యక్షులు దాసరి రాజారామ్, కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, కొరిమి సుందర్, బొల్లి కొమరయ్య, గడదాసు నాగేశ్వరరావు, నేల్లి కొమరయ్య, చాట్ల గణపతి, సంజీవ చారి, కొత్తపల్లి సాంబమూర్తి, చెరుకు సారయ్య, దాట్ల వేంకటేశ్వర్లు, బజారు ఆంజనేయులు, కలవల రాజారామ్, బందం లక్ష్మీ, కనకతార, అలుగు సరిత, పాల్గొన్నారు.

# ఇల్లందులో తొలి బయో మైనింగ్ కేంద్రం ప్రారంభం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

జిల్లాలోని తొలి బయో మైనింగ్ కేంద్రం ఇల్లందు మున్సిపాలిటీలో ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ లో డంపింగ్ చేసి గుట్టల గుట్టలుగా పెరిగిపోయిన చెత్తను రీసైక్లింగ్ చేసి కాలుష్యం కాకుండా పర్యావరణాన్ని కాపాడమే కాకుండా రీసైక్లింగ్ చేసే పద్ధతిలో చెత్తను వేరు చేసి ఎరువుని సేకరించి అందించడమే బయో మైనింగ్ యొక్క ప్రధాన ఉద్దేశం అన్నారు. అందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మొదటి బయో మైనింగ్ కేంద్రం నేడు ఇల్లందులో



శాసనసభ్యులు కోరం కనకయ్య మరియు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు చేతులు మీదుగా ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బయో మైనింగ్ కేంద్రం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలియజేశారు. బయో మైనింగ్ ద్వారా పలు దశల్లో చెత్తను రీసైక్లింగ్ చేస్తుందని ప్లాస్టిక్ పదార్థాలు ఎరువులు వేరుచేసి అందిస్తుందని తెలిపారు. రోజుకు రెండు మూడు నుండి టన్నుల చెత్తను రీసైక్లింగ్ చేసేందుకు అణువుగా మిషన్లు ఏర్పాటు చేశారని తెలియజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మొదటి బయోమైనింగ్ కేంద్రాన్ని ఇల్లందులో ప్రారంభించడం చాలా సంతోషదాయకమని ఆనందం వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ గారు డి ఈ నవీన్ గారు సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గారు జవాన్ ప్రకాష్ గారు, మాజీ కౌన్సిలర్ ఎలమందల వాసు గారు కాంగ్రెస్ పట్టణ నాయకులు ఎర్ర ఈశ్వర్ గారు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాలో సింగరేణి జిఎం సెక్యూరిటి విస్తృత పర్యటన

ఇల్లెందు అర్బన్, ప్రభాత వార్త:

ఇల్లందు ఏరియాలో సింగరేణి సంస్థ జిఎం సెక్యూరిటి చందా లక్ష్మినారాయణ విస్తృతంగా పర్యటించారు. సోమవారం కోయగూడెం ఉపరితల గని, జేకే5 ఉపరితల గనుల చేక్ పోస్ట్ లను అదే విధంగా ఏరియా లోని వి.టి.యస్ నందు సెక్యూరిటీపరమైన ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆయా పోస్టులలో రికార్డులను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెక్యూరిటీ సిబ్బంది విధులు ఎంతో బాధ్యతాయుతమైనవని, ఎల్లప్పుడు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ నిబద్ధతతో పనిచేయాలని, భద్రతపరంగా సంస్థ యొక్క ఆస్తులను కాపాడాలని, అన్యాక్రాంతం కాకుండా అనునిత్యం పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసుకొని విధులు నిర్వహించాలని, సెక్యూరిటీ సిబ్బంది డ్యూటీ సమయంలో తమకు కేటాయించిన సెక్యూరిటీ పోస్టులను వదిలి బయటకు వెళ్ళరాదని, విధులలో కఠినంగా వ్యవహరించి సంస్థ ఆస్తులను కాపాడాలని తెలిపారు. తదుపరి జిఎం సెక్యూరిటీ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించి ఇల్లందు ఏరియాకు మొదటి సారిగా విచ్చేసిన చందా లక్ష్మినారాయణ గారిని ఏరియా జీఎం జాన్ ఆనంద్ పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. తదుపరి ఏరియాలో నిర్వహిస్తున్న సెక్యూరిటీ పరమైన అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఓయస్డి వి.కృష్ణయ్య, డిజియం(పర్సనల్) జివి మోహన్ రావు, క్వాలిటీ అధికారి రామదాసు, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, గుర్తింపు సంఘం డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే.సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ధ్యేయం

వైరా, నవంబర్11, ప్రభాతవార్త:

వైరా వ్యవసాయ మార్కెట్‌లో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నరకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ప్రారంభించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసిందని అనాననరు. పండించిన పంటను దళారులకు అమ్ముకోకుండా ధాన్యం కొనుగోలు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగుల పై సమీక్షా సమావేశం



కొత్తగూడెం టౌన్, నవంబర్ 11 - ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ సి ఎండి ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు కొత్తగూడెం రీజియన్ నందు విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగుల కౌన్సిలింగ్ మరియు రోజువారీ విధులకు హాజరయ్యేందుకు తీసుకునే క్రమశిక్షణాచర్యలపై కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో సోమవారం నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డైరక్టర్(పి పి) పా శ్రీ జి.వేంకటేశ్వర రెడ్డి గారి ఆధ్వర్యం లో సమీక్షను నిర్వహించారు. ఈ సంధర్భముగా కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు ఏరియాల వారిగా 2024 సంవత్సరం లో విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులకు నిర్వహించే కౌన్సిలింగ్ మరియు తీసుకునే క్రమశిక్షణాచర్యలపై సమీక్షించి విధులకు గైర్హాజరు అయ్యే ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులతో కలసి కౌన్సెల్లింగ్ నిర్వహించాలని తద్వారా ఉద్యోగి రోజువారిగా విధులకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. 2024 సంవత్సరం లో ఇప్పటి వరకు అనధికారం గా 75 మస్టర్లు కంటే తక్కువ ఉన్న విధులకు గైర్హాజరు అయ్యే మొత్తం 202 మంది ఉద్యోగులను గుర్తించామని అందులో మణుగూరు ఏరియా నుండి 79 ఉద్యోగులు, ఇల్లందు ఏరియా నుండి 9 మంది మరియు కొత్తగూడెం ఏరియా నుండి 114 మంది ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం(ఐఆర్ పిఎం) కవితా నాయుడు, ఏజిఎం(ఐఈడి) బొజ్జ రవి, కొత్తగూడెం ఏరియా ఎస్ఓటు జిఎం కోటి రెడ్డి, డిజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ కే.అజయ్ కుమార్, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## కేఓసి వైపు రోడ్డు నిర్మాణం చేపట్టాలి...



టేకులపల్లి, ప్రభాత వార్త, నవంబర్ 11:

మండలంలోని కేఓసి వైపు దుమ్ము దులితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే రోడ్డు మరమ్మతులు చేసి నూతన రోడ్డు నిర్మించాలని సేవాలాల్ సేవ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అన్నారు. టేకులపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ సేన సంఘం సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడుతూ....టేకులపల్లి మండల కేంద్రం నుండి కోయగూడెం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ వరకు ఉన్న రోడ్డును సింగరేణి నిధులతో వెంటనే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో కొయ్యగూడెం ఓపెన్ కాస్ట్ నుండి వచ్చే లారీలను అడ్డుకుంటామని అన్నారు. సింగరేణి యాజమాన్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దని హెచ్చరించారు. మండల కేంద్రం నుండి కోయగూడెం ఓపెన్ కాస్ట్ వరకు నిత్యం బొగ్గు రవాణా కొనసాగుతూ ఉంటుంది బొగ్గు రవాణా చేసే వాహనాల కారణంగా రహదారి గుంతల మయం కావడంతో దుమ్ము దూళి అధికంగా వెలువడుతు స్థానిక ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుకుంటున్నారని అన్నారు. కనీసం దుమ్ము లేస్తున్న ప్రదేశాల్లో ట్యాంకర్లతో నీళ్ల కూడా కొట్టకపోవడం చాలా దారుణమని అన్నారు నిత్యం దుమ్ము ధూళితో స్థానిక ప్రజలకు క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయని సింగరేణి యాజమాన్యం మండలంలో ఉన్న ప్రజల అందరి కొరకు మండల కేంద్రంలో క్యాన్సర్ క్యాంపు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నెలరోజుల వ్యవధిలో టేకులపల్లి మండల కేంద్రం నుండి కోయగూడెం ఓపెన్ కాస్ట్ వరకు రహదారి నిర్మాణం చేపట్టకపోతే సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఆందోళనలు ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్ జిల్లా ప్రచార కార్యదర్శి జరుపల లాలు నాయక్ యువసేన మండల ప్రధాన కార్యదర్శి బోడ శేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా కలాం జయంతి వేడుకలు..

ఇల్లందు, నవంబర్ 11 ప్రభాతవా ర్త

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో దివంగత మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. లైబ్రరీన్ శ్రీ కలం ప్రసాద్ గారి అధ్యక్షతన ఘనంగా కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రామలింగేశ్వరరావు మాట్లాడారు. భారతదేశ తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రి, దివంగత మోలానా అబుల్ కలాం ఖిఆజాద్ ఖి టెక్నికల్ ఇంజనీరింగ్ విద్యను ప్రవేశపెట్టిన మహానుభావుడన్నారు. ఆయన జయంతి నవంబర్ 11నే జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుకుంటున్నారు. దేశంలో గుణాత్మక విద్యకు ఆయనే మార్గదర్శిని కొనియాడారు. విద్యాభివృద్ధికి దేశంలో బాటలు వేసిన దేశ మొదటి విద్యాశాఖ మంత్రి మోలానా అబుల్ కలాం ఆజాద్ అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తొర్తి జాన్ మాట్లాడుతూ విద్య అనేది రహస్యంగా దాచి పెట్టబడిన ధనమన్నారు. విద్యయే సకల భోగాలను, కీర్తిని, సుఖాన్ని ప్రసాదిస్తుందని తెలిపారు. విద్యయే గురువని, విదేశాలలో మనకు బంధువు వంటిదని పేర్కొన్న మహనీయుడు ఆజాద్ అన్నారు. విద్యకు విశిష్టమైన సేవలను అందించి, మొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన ఆయన ఎన్నో వినూత్న సంస్కరణలు తీసుకొచ్చి 11 ఏళ్ల పాటు సేవలు అందించినారన్నారు. అంతకుముందు ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ కలం ప్రసాద్, ఎన్ఎస్ఎస్ పోగ్రామ్ ఆఫీసర్ విలియం ప్రసాద్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా కులగణన సర్వే:తహశీల్దార్ నరేష్

*దమ్మపేట రూరల్, నవంబర్ 11, (ప్రభాతవార్త :*

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాష్ట్ర వ్యాప్త కులగణన సర్వే దమ్మపేట మండలంలో పకడ్బందీగా అమలు జరుగుతోంది. ఎన్యుమరేటర్లకు ఎప్పటికప్పుడు తగు సూచనలు, సలహాలు అందిస్తూ స్థానిక మండల తహశీల్దార్ చందా నరేష్ స్వీయ పర్యవేక్షణలో పరిపూర్ణంగా పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే సోమవారం బొగ్గరాజుల గుంపులో చేపట్టిన సర్వేలో నేరుగా తహశీల్దార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో భాగంగా ఈ నెల 6వ తేదీనుండి 8వతేదీ వరకు ప్రతి ఇంటికి తిరిగి స్టిక్కర్లు వేసే ప్రక్రియను పూర్తి చేశామన్నారు. శనివారం నుండి అంటే 9వ తేదీనుండి ప్రభుత్వం నిర్దేశించిన ఫారంలో సామాజిక, ఆర్థిక,విద్య, ఉద్యోగ,ఉపాధి,రాజకీయ మరియు



కుల వివరాలను ప్రతి కుటుంబం నుండి సేకరిస్తూ నమోదు చేయడం జరుగుతుంద న్నారు. దాదాపుగా 60 కు పైగా అంశాలలో వివరాలను నమోదు చేయవలసి ఉన్నందున ఎన్యుమరేటర్ కు ఒక సహాయకుడిని నియ మించు కుంటే బాగుంటుందనే ఆలోచనను చూస్తు న్నామన్నారు. మొత్తం మండల ప్రజలను కొన్ని బ్లాక్లు గా విభజించి , ప్రతి బ్లాక్కు ఒక ప్రత్యేక ఎన్యుమరేటర్ ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకుంటే బావుంటుందని సలహా ఇచ్చారు. అన్ని స్థాయిలలో ఉన్న ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేస్తూ సర్వేలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని సూచించారు. నమోదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచాలని ఎన్యుమరేటర్లకు తెలిపారు. అంతేగాకుండా సేకరించిన వివరాలను ప్రతి ఎన్యుమరేటర్ వారికి కేటాయించిన కేంద్రాల వద్ద ఎంట్రీ సిబ్బంది ద్వారా ఎటువంటి పొరబాటులు, తప్పులు లేకుండా ఆన్లైన్ లో నిర్దిష్టసమయంలో నమోదు చేయించాలన్నారు. ఈ సర్వే వలన ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా రూపొందించడానికి మార్గం సుగమం అవుతుంద న్నారు. అందుకు ప్రజలు కూడా తమవంతు సహకారంగా ప్రతి ఒక్కరూ తమ ఆధార్కార్డు, పట్టాదారు పాస్బుక్, రేషన్కార్డు, బ్యాంక్ ఖాతా పుస్తకం వివరాలను తమవద్ద అందుబాటులో ఉంచుకొని , సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు తమ వివరాలను అందించి సకాలంలో సహకరించాలని కోరారు.సర్వేలో ఎన్యుమరేటర్ తో పాటుగా ఆర్ ఐ వెంకటేశ్వర్లు ఉన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## రాష్ట్రస్థాయి వాలిబాల్ పోటీలకు ఎంపికైన చీపురుగూడెం విద్యార్థి

*దమ్మపేట రూరల్, నవంబర్ 11, (ప్రభాతవార్త :*



మండల పరిధిలోని చీపురుగూడెం ఆశ్రమపాఠశాల విద్యార్థి రాజు రాష్ట్ర స్థాయి వాలిబాల్ పోటీలకు ఎంపికైనారు. ఈ మేరకు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత తెలిపిన వివరాల ప్రకారం తొమ్మిదవతరగతి చదువుచున్న కె. రాజు ఈ రోజు సోమవారం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం లో జరిగిన అండర్ 14 బాలుర విభాగంలో వాలీబాల్ ఆటల పోటీలలో పాల్గొన్నారు. పోటీలలో అత్యంత క్రీడా ప్రతిభ కనబరచి పలువురిని ఆకట్టుకున్నారు. ఏకంగా రాష్ట్ర స్థాయిలో జరిగే అండర్ 14 బాలుర విభాగంలో వాలీబాల్ ఆడటానికి కె.రాజు ఎంపిక అయ్యారు. ఈ నెల 17 ,18,19 తేదీలలో మెదక్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొనవలసి ఉంది.ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తో పాటుగా ఫిజికల్ డైరెక్టర్ స్పోర్ట్స్ ఆఫీసర్ బి.గోపాలరావు, పిఇటి వీరభద్రం , ఉపాధ్యాయులు ,సిబ్బంధి తదితరులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా కార్తీక సోమవార పూజలు



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 11 (ప్రభాతవార్త:*

కార్తీమాస సోమవార పర్వదిన పూజలు అశ్వారావుపేట మండల వ్యాప్తంగా భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ క్రమంలో తెల్లవారుజామున 4గంటల నుండే భక్తులు కార్తీక స్నానాలు ఆచరించి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, కోనేటి బజార్లోని శివాలయం, విఘ్నేశ్వర ఆలయం, ఆంజనేయ స్వామి



ఆలయం, శిరిడిసాయి బాబ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి దీపారాధన కార్యక్రమాలను నిర్వహించారు. శివాలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, పలు ద్రవ్యాలతో అభిషేకాలను జరిపారు. అదే విధంగా నాగులచవితి పురస్కరించుకొని పలువురు భక్తులు నాగేంద్రునికి పుట్టలో పాలు పోసి పూజలు చేసి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. భక్తులకు అన్నదానం: కోనేటి బజార్లోని శివాలయంలో మరియు డ్రైవర్స్ కాలనీ వద్ద గల నాగమ్మ సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. డ్రైవర్స్ కాలనీలో స్వయంభుగా వెలిసిన నాగమ్మ దేవాలయంలో నిర్వహించిన కార్తీక వన సమారాధనకు భక్తులు చుట్టుపక్కల ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## గణేష్ టెంపుల్లో దీపోత్సవం...





*కొత్తగూడెం టౌన్, నవంబర్ 11 - (ప్రభాతవార్త:*

దేవాదాయ ధర్మాదాయ శాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలో వేంచేసియున్న శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామివారి దేవస్థానములో గల శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారికి కార్తీక మాసమును పురస్కరించుకొని జరిగే కార్తీక మాసోత్సవము సందర్భముగా రెండవ సోమవారము ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి విఘ్నేశ్వర పూజ, 7.30 గంటల నుండి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, శ్రీ స్వామివారి అలంకరణ, సాయంత్రం 06.30 గంటలకు నక్షత్ర హారతి, ఆకాశ దీపారాధన, దీపోత్సవము, రాత్రి ఏడు గంటలకు జ్యోతిర్లింగం మొదలగు కార్యక్రమాలు నిర్వహించబడినవి. ఈ



కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు.

## వైజ్ఞానిక ప్రదర్శన ఆహ్వానాలు ఇచ్చిన జారె





*దమ్మపేట, నవంబర్ 11 (ప్రభాతవార్త:*

నియోజకవర్గ పరిధిలోని అన్నపురెడ్డిపల్లిలో ఈనెల 18,19,20 తేదీలలో జరుగు జిల్లా స్థాయి రాజ్య స్థరీయ బాల్ వైజ్ఞానిక ప్రదర్శనకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం పలువురు ప్రముఖులకు అందజేశారు. హైదరాబాద్లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డికి, రాష్ట్ర ఐరిగేషన్ డవలప్మెంట్ ఛైర్మన్ మువ్వా విజయబాబుకి, రాష్ట్ర హస్త సాంకేతిక కళల అభివృద్ధి ఛైర్మన్ నాయుడు సత్యనారాయణలను కలుసుకున్న జారె వైజ్ఞానిక ప్రదర్శనకు రావల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రాలను అందజేశారు.

## పేటలో యూనియన్ బ్యాంక్ వార్షికోత్సవం

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 11 (ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో యూనియన్ బ్యాంక్ 106వ వార్షికోత్సవాన్ని స్థానిక బ్రాంచ్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ నాగబాబు మాట్లాడుతూ ఖాతాదారుల వల్లే యూనియన్ బ్యాంక్ అభివృద్ది చెందుతుందని బా ్యంక్ లాభాల్లో నడవడానికి వారి నిబద్ధతే కారణమని అన్నారు. ఈ క్రమంలో బ్యాంక్లో అందిస్తున్న సేవలను ఖాతాదారులకు తెలియజేశారు. అశ్వారావుపేట బ్రాంచ్లో రూ.230కోట్లతో టర్నోవర్ జరుగుతుందని అందులో రూ.102కోట్లు డిపాజిట్ కాగా రూ.128కోట్లు రుణాల రూపంలో లావాదేవీలు నడుస్తున్నాయని అన్నారు. అనంతరం కేక్ కట్చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీధర్, అసిస్టెంట్ మేనేజర్ రంజిత్, బ్యాంక్ సిబ్బంది హారిక, మాధవి, సతీష్, జరీనా, సునీత తదితరులు పాల్గొన్నారు.

## షిరిడి మందిరంలో దీపోత్సవం

*వైరా, నవంబర్11,(ప్రభాతవార్త:*

వైరా షిరిడి సాయి మందిరంలో కార్తీకమాసం రెండో సోమవారం దినోత్సవం నిర్వహించారు. కార్తీకమాసం రెండోరోజు మండలంలోని స్నానాల లక్ష్మీపురంలో ఉన్న శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం పట్టణంలోని శ్రీహరిహర సుత అయ్యప్ప క్షేత్రం పూర్వ శివాలయంలో శివునికి కార్తీక అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నాలుగు గంటల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకంలో పాల్గొన్నారు. భక్తులు రెండో సోమవారం నాడు పుట్టలో పాలు పోసి నాగేంద్రుని స్మరించుకొని దీపదూప నైవేద్యాలతో హారతి ఇచ్చారు. అనంతరం పుట్టచుట్టూ తిరుగుతూ కోరిన కోరికలు నెరవేరాలని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం శివాలయాల్లో ధ్వజస్తంభం ముందు కార్తీక దీపాలు వెలిగించి శివుని దర్శించుకున్నారు. శ్రీకోదండ రామాలయంలో స్నానాల లక్ష్మీపురం శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో,





శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రంలో పూర్వ పాత శివాలయంలో ఆకాశదీపోత్సవం నిర్వహించారు. శ్రీబ్రహ్మ సూత్రాత్మక భవాని శంకర్ స్వామి సమేత శ్రీషిరిడి సాయి



మందిరంలో భక్తుల మధ్య దీపోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. దీపోత్సవ కార్యక్రమాన్ని మందిరంలో ఆశిష్ పాండే నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. దీపోత్సవ కార్యక్రమంలో మాదినేని దుర్గాప్రసాద్, సునీత దంపతులు, రంగా సత్యనారాయణ, వాసవి దంపతులు మందిర కోశాధికారి లగడపాటి బోస్,మిద్దె చిన్న సుబ్బారావు, నల్లమోతు వెంకటేశ్వర్లరావు తదితరులు పాలొనగన్నారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## టేకులతండా జీపీఎస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పే సెంటర్ హెచ్ఎం



*కామేపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం టేకులతండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలను ఉసిరికాయలపల్లి పే సెంటర్ ప్రధానోపాధ్యాయులు బి.ధర్మా సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, మూత్రశాలలు, తరగతి గదులను పరిశీలించారు.అనంతరం విద్యార్థుల ప్రగతి నివేదికలు, రిజిస్టర్లు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వై.రాజేశ్వరి, మాలతి, ఉపాధ్యాయులు రాజనాయక్, సపావట్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## దొంతు ఉపేందర్ దంపతులను సన్మానించిన అయ్యప్ప భక్తులు

*కామేపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త:*



మండల కేంద్రమైన కామేపల్లిలో ఆర్ఎంపీగా పనిచేస్తున్న దొంతు ఉపేందర్, ఉమా దంపతులను అయ్యప్ప భక్తులు సోమవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.స్దానిక షిర్డీ సాయిబాబా మందిరంలో నిత్యాన్నదానం ప్రారంభం అనంతరం మంద్రు పుల్లయ్య గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపేందర్ దంపతులను అయ్యప్ప దీక్షపరులు సన్మానించారు.డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మంద్రు పుల్లయ్య గురుస్వామి, అయ్యప్ప భక్తులు ఉపేందర్ దంపతులను సన్మానించి వారి సేవలను ప్రశంసించారు.తొలుత ఉపేందర్ దంపతులు అయ్యప్పకు సాంప్రదాయబద్దంగా భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు అజ్మీర అర్జున్, జర్పల రామారావు, అజ్మీర మహేందర్, గ్రామ పెద్దలు భూక్యా శ్రీను నాయక్, భూక్యా సీతారాములు, కొర్ర రాములు, శీలం పుల్లయ్య ఆరుద్ర బ్రహ్మం,రమేష్, మంద్రు మురళి,హన్మంతు, బిక్షం,చిన్న అభిరాం, నాగరాజు, చరణ్ అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ఏపూరి శ్రీనివాసరావుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

*కామేపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన ఏపూరి



శ్రీనివాసరావు (86) మృతదేహంపై పూలమాలవేసి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ శ్రీనివాసరావు మృతి తీరని లోటు అని పేర్కొన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. శ్రీనివాసరావు చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతునికి భార్య, ఇరువురు కుమార్తెలు కలరు. తండ్రికి పెద్ద కుమార్తె తలకొరివి పెట్టారు. అంతిమయాత్రలో గ్రామ పెద్దలు ఏపూరి మహేంద్ర కుమార్, ఏపూరి యుగంధర్, ఏపూరి మధుసూదన్ రావు, కొంగర మాధవరావు, రాయల లక్ష్మయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, గ్రామస్తులు, షేక్ సలీం తదితరులు పాల్గొన్నారు.తొలుత వారు శ్రీనివాస్ రావు మృతదేహం కు నివాళులర్పించడం జరిగింది.

## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం కలాం

*కారేపల్లి,నవంబర్ 11 ప్రభాతవార్త*

స్వాతంత్ర్య సమర యోధుడు,భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి మోలానా అబుల్ కలామ్ ఆజాద్ పుట్టినరోజు సందర్భంగా కారేపల్లి మైనార్టీ ఒకటి బాలికల పాఠశాలలో ప్రిన్సిపల్ శైలజ ఆధ్వర్యంలో మైనార్టీ డే,జాతీయ విద్యాదినోత్సవం ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కారేపల్లి ఎస్సై ఎన్.రాజారామ్ తో పాటు మైనార్టీ నాయకులు హాజరయ్యారు.ముందుగా కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ... ఆజాద్ దేశానికి విద్యా వ్యవస్థకు చేసిన కృషిని,విద్య ఆవశ్యకతను విద్యార్థులకు తెలియపరిచారు.అలాగే పూర్వ విద్యార్థినిలు ఆసియా,గౌసియా జేఎన్టీయూలో సీటు సంపాదించి సీఎం చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా ప్రస్తుత విద్యార్థులు వీరిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత చదువులు అభ్యసించి మంచి పదవులు స్థిరపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి వీర ప్రతాప్ టోనీ,ఎండి యాకుబ్ అలీ,తాజుద్దీన్, మతిన్,షఫీ తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుతో రైతు మృతి

*కారేపల్లి,నవంబర్ 11 ప్రభాతవార్త*



తను సాగు చేసుకుంటున్న చేలో పనిచేస్తున్న క్రమంలో రైతుపామకాటుతో మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే..సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ,మాజీ వార్డు సభ్యుడు రైతు పొడుగు బుచ్చి రాములుమధ్యాహ్నం సుమారు రెండు గంటల ప్రాంతంలో తన వ్యవసాయ పొలంలో పనులు చేస్తున్నాడు ఈ క్రమంలో పాము కాటుకు గురి కావడంతో ఆ ప్రాంతంలోనే ఉన్న కుటుంబ సభ్యులు వైద్య చికిత్స నిమిత్తం ఇల్లందు ప్రభుత్వ హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు.మృతుడికి భార్య హైమావతి(37),ఇద్దరు పిల్లలు వరుణ్ (21),వసుందర(18) ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

## శివాలయంలో ప్రత్యేక పూజలు

*కారేపల్లి నవంబర్ 11 ప్రభాతవార్త*





మండల కేంద్రమైన కారేపల్లి రైల్వే స్టేషన్ రోడ్డులో గల శ్రీ విఘ్నేశ్వర విశ్వేశ్వర సీతారామ ఆంజనేయ స్వామి దేవస్థానం శివాలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని సోమవారం భక్తమండలి కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి నాగ సాయి శర్మ ఆధ్వర్యంలో భక్తులు తెల్లవారుజామున నుంచి ఆలయానికి విచ్చేసి 365 వత్తులతో దీపాలు, పలు రకాల పాలు పండ్లు పంచామృతాలతో శివలింగానికి అభిషేకాన్ని నిర్వహించారు. కాగా శివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన లక్ష దళ బిల్వ పత్రాలతో స్వామివారికి పూజ నిర్వహించారు. కాగా బిల్వపత్రాల పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు సహాయ సహకారాలు అందించారు

## మాదారంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

మాదారం గ్రామంలో గల సీత రామాంజనేయ స్వామి ఆలయం యందు కార్తీక మాసం సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. ఆలయ పూజారి సురేష్ శర్మ వేదమంత్రాలు చదువుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకుంటే కుటుంబాలకు జరిగే మేలు ఇతర అంశాలను వివరించారు .భారీ సంఖ్యలో మహిళలు పలువురు దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతాల్లో పాల్గొన్నారు.వ్రతంలో భాగంగా మాదారం గ్రామపంచాయతీ మాజీ ఎంపీటీసీ భాగం రూప నాగేశ్వరరావు వ్రతం కు కావలసిన సత్యనారాయణ స్వామి వారి 50 పటాలను 50 రూపులను వ్రతం చేస్తున్నటువంటి గ్రామ మహిళా సోదరీమణులకు అందజేశారు భక్తులకు వ్రతం అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నేరుగా పత్తిని సిసిఐ కేంద్రానికి తీసుకురావాలి

*కారేపల్లి నవంబర్ 11 ప్రభాతవార్త*



గ్రామీణ ప్రాంతాల్లో రైతులు పత్తిని విక్రయించేందుకు నేరుగా సీసీఐ కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బి రాంబాబు అన్నారు సింగరేణి మండలం అప్పాయి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల శ్రీలక్ష్మి ప్రియా కోటెక్ జిన్నింగ్ మిల్లు నందు ఏర్పాటుచేసిన సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సందర్శించారు పత్తి విక్రయించేందుకు వచ్చిన రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండేందుకు వీలుగా పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర 7521 పొందాలని కోరారు గ్రామాల్లో దళారి వ్యాపారుల తో మోసపోకుండా నేరుగా పత్తిని అమ్ముకున్నందుకు అవకాశం ఉన్నందున ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .జిన్నింగు మిల్లు వద్ద కేవలం 40 వాహనాలకు సంబంధించి పత్తిని కొనుగోలు చేసే అవకాశం ఉందని దీనికి అనుగుణంగా రైతులు వాహనాల ద్వారా కేంద్ర వద్దకు తీసుకురావాలన్నారు కారేపల్లి లో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రం వద్ద రైతుల విక్రయాలకు సంబంధించి ప్రత్యేక టోల్ ఫ్రీ 9030227623 ఫోన్ నెంబర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు .ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఫోన్ చేస్తే వివరాలు మార్కెట్ కమిటీ అందజేస్తుందన్నారు. రైతులు పత్తిని కేంద్రానికి తీసుకువచ్చే ముందు ఈ నెంబర్కు ఫోన్ చేస్తే ఎప్పుడు తీసుకురావాలో వివరాలను తెలుపుతారన్నారు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సింగరేణి సొసైటీ డైరెక్టర్ అడ్డగోడఐలయ్య బయ్యర్ గురుదాస్ కులకర్ణి ఎస్ రాహుల్. మార్కెట్ కమిటీ స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి ఈ నగేష్ సుచిత్ర తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే ను పరిశీలించిన సిడిపిఓ



*కారేపల్లి నవంబర్ 11 ప్రభాతవార్త*

సింగరేణి మండలంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే క్షేత్రస్థాయిలో ఎలా జరుగుతుందని ప్రత్యేక పరిశీలకులు సిడిపిఓ దయామని సోమవారం పరిశీలించారుబజ్యాతండా గ్రామంలో సమగ్ర ఇంటింటి సర్వేను సందర్భంగా సర్వేలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు పలు సూచనలు చేశారు సర్వే వివరాలు తప్పులు లేకుండా కోడింగ్ ప్రకారం చేశారా సర్వేలో ఉన్న కాలమ్స్ సరిగ్గా నింపుతున్నారా లేదా అని సర్వే ఫామ్ తీసుకొని ప్రతి కాలం చదువుతూ కోడింగును చూశారు అలాగే కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రతి ఒక్కరూ సమగ్ర ఇంటింటి సర్వేకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి రాధమ్మ సూపర్వైజర్, గీతబాయి సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



పెనుబల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కోరారు. సోమవారం మండల పరిధిలోని లంకపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సన్నరకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మకుండా పండించిన ధాన్యాన్ని నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వం నుండి వచ్చే మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతు సోదరులు, గ్రామస్థులు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర మహాక్షేత్రంలో కార్తీక సోమవారం ప్రత్యేక పూజలు





కల్లూరు, నవంబర్ 11, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామపంచాయితీ సమీపంలోని కాశ్మీర మహా పుణ్యక్షేత్రంనందు కార్తీక సోమవారం సందర్భంగా తెల్లవారుఝామున 3 గంటల నుండి పరమేశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా ఓం నమశ్శివాయ నామంతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల భక్తులు, ఆలయ కమిటీ చైర్మన్ మాడిశెట్టి వెంకటేష్, ఆలయ ఈఓ ఎస్‌విడి ప్రసాద్, ఆలయ అర్చకులు సురేష్ శర్మ, బృందం, కాకతీయ షుగర్ సందు కెమికల్స్, సివిల్ ఇంజనీర్ రఘునాథబాబు దంపతులు, లక్కినేని రఘు, కాకిత రామారావు, రాథోడ్ శ్రీనివాసరావు, బానోత్ కృష్ణ, వెంకటరెడ్డి, భక్తులు, మహిళలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సన్నరకం వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం





కల్లూరు, నవంబర్ 11, ప్రభాతవార్త

కల్లూరు మండలం, లింగాల గ్రామంలో సన్నరకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని (డిసిఎంఎస్ సెంటర్)ను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రాజేంద్రగౌడ్, తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపిడిఓ చంద్రశేఖర్ లింగాల సెక్రటరీ చంద్రశేఖర్, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పంచాయితీ సిబ్బంది, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, డైరెక్టర్లు దొడ్డపనేని శ్రీనివాసరావు, దేవరపల్లి నాగమణి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు, తక్కెళ్ళపాటి ప్రసాద్, దేవరపల్లి వెంకటేశ్వరరావు, దేవరపల్లి మంగపతి, శ్రీను, లోకేశ్వరరావు, పెద్దబోయిన శ్రీనివాసరావు, బత్తుల రాము, తోట సుబ్బారావు, పొన్నూరు వెంకటేశ్వరరావు, నల్లగట్ల పుల్లయ్య, కల్లూరు మండల మహిళా అధ్యక్షురాలు గుండ్ల శ్రీలత, బుక్ కీపర్ మునిగంటి కృష్ణ, కార్యకర్తలు, గ్రామస్థులు ఆళ్ళ వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.





## హమాలీ కూలీ రేట్లు పెంపు

సత్తుపల్లి నవంబర్ 11 ప్రభాతవా ర్త



సత్తుపల్లి, వేంసూర్ మండలంలో హమాలీ కాటా కూలీ రేట్లు పెంచాలని కార్మికులు సమ్మె కు దిగటం తో వ్యాపారస్తు హమాలీ సంఘ ప్రతినిధుల తో చర్చ లు జరిపి కూలిరేట్లు పెంచటం జరిగిందని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా( ) జిల్లా నాయకులు అమర్లపూడి శరత్ తెలిపారు. గతంలో 70కేజీ ల ధాన్యం బస్తాకు 30 రూపాయలు, 40కేజీ ల ధాన్యం బస్టాకు 22 రూపాయలు ఇవ్వటం జరిగిందనీ ఇప్పుడు 70కేజీ ధాన్యం బస్తా లకు 33రూపాయలు, 40కేజీల ధాన్యం బస్థకు 24 రూపాయలు పెంచటం జరిగిందనీ వారు తెలిపారు. హమాలీ లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని, వారు అన్నరు. ఈ చర్చ లో ధాన్యం వ్యాపారస్థులు నడిపల్లి రాము, గుండు ప్రసాద్, వడ్లపూడి రాంబాబు, గంధం రామకృష్ణ, యూనియన్ నాయకులు అమర్లపూడి శరత్, ధరవత్ వెంకటేశ్వరరావు, చెన్నారవు, అప్పారావు, మరేశ్వరరావు, సత్యనారాయణ చర్చ లో పాల్గొనటం జరిగిందనీ వారు తెలిపారు.

## వంద వసంతాలు జరుపుకుంటున్న సిపిఐ ని ఆదరించండి.



సత్తుపల్లి నవంబరు 11 ప్రభాత్ వార్త

ఎందరో అమరవీరుల స్ఫూర్తితో వంద సంవత్సరాలు వారోత్సవాలు జరుపుకుంటున్న భారత కమ్యూనిస్టు పార్టీని ఆదరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు సత్తుపల్లి జివిఆర్ఓసిలో సోమవారంసిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం సిపిఐ టౌన్ కార్యదర్శి నిమ్మటూరు రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని నినదించిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని భూమి బుక్ విముక్తి కోసం ఎందరో అమరవీరుల త్యాగఫలంతో భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు నిర్వహించి భారతదేశంలో కార్మిక వర్గానికి కార్మిక వర్గ కుల సాధన కోసం తెగించి పోరాడిందని వివరించారు భారత కమ్యూనిస్టు పార్టీ నప్పుడే అప్పుడు ఉన్న బ్రిటిష్ ప్రభుత్వం అనేక కేసులు పెట్టి నిషేదించిందని అయినా అనేక సవాలను ఎదుర్కొని ఈ దేశంలో అనేక పోరాటాలకు నాయకత్వం వహించి ఎన్నో హక్కులు చట్టాలు సాధించిందని ఆయన వివరించారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యు లు సింగ్ నరసింహారావు మాట్లాడుతూ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ అనేక ఉద్యమాలు నిర్వహించి కార్మిక వర్గానికి కష్టజీవులకు దిక్సూచిక నిలిచిందని ఎందరో అమరవీరులు త్యాగ ఫలితమే నేడు 100 వసంతాల భారత కమ్యూనిస్టు పార్టీ అని కమ్యూనిస్టు పార్టీని కాపాడుకోవడానికి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు సింగరేణి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ వైస్ ప్రెసిడెంట్ దారా భీమయ్య ఫిట్ సెక్రెటరీ జి నరసరావు కిష్టారం ఓసీ సెక్రెటరీ కిషోర్ భరణి చారి ఉపేందర్ రవీందర్ వెంకటేశ్వర్లు సుధాకర్ యోబు సతీష్ ప్రసాద్ పరమేశ్వర రావు ఎంకన్న రాంబాబు పాల్గొన్నారు

## సమగ్ర ఇంటింటి సర్వేలో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి

కల్లూరు, నవంబర్ 11, ప్రభాతవార్త

లింగాల గ్రామంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో అన్ని పథకాలు అమలుచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రాజేంద్రగౌడ్, ఎంఆర్వో పులి సాంబశివుడు, ఎంపిడిఓ చంద్రశేఖర్, లింగాల సెక్రటరీ చంద్రశేఖర్, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, డైరెక్టర్లు దొడ్డపనేని శ్రీనివాసరావు, దేవరపల్లి నాగమణి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు, తక్కెళ్ళపాటి ప్రసాద్, దేవరపల్లి వెంకటేశ్వరరావు, దేవరపల్లి మంగపతి, శ్రీను, లోకేశ్వరరావు, పెద్దబోయిన శ్రీనివాసరావు, బత్తుల రాము, తోట సుబ్బారావు, పొన్నూరు వెంకటేశ్వరరావు, నల్లగట్ల పుల్లయ్య, మండల మహిళా అధ్యక్షురాలు గుండ్ల శ్రీలత, బుక్ కీపర్ మునిగంటి కృష్ణ, కార్యకర్తలు, గ్రామస్థులు ఆళ్ళ వెంకటేశ్వరరావు, మహిళా, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యేరాగమయి



. వేంసూరు .నవంబర్ 11 ప్రభాతవార్త

.వేంసూరు మండలం వెంకటాపురం గ్రామంలో సోమవారం రోజు సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం (ౕరీశి ) సెంటర్ ను సత్తుపల్లి నియోజకవర్గం లీలితి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సన్న రకం వరి ధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజలకు అండగా ఉంటుందని, రైతు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఇబ్బంది పడకుండా తమ ఖాతాల్లోకి డబ్బు వచ్చే సులభమైన పద్ధతిని తీసుకువచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో వేంసూర్ తహసిల్దార్ ఎం.ఏ.రాజు మరియు ఇతర ప్రభుత్వ అధికారులు, సత్తుపల్లి, వేంసూరు తిలీది చైర్మన్ దోమ ఆనంద్, వైస్ చైర్మన్ వెంకటప్ప రెడ్డి, డైరెక్టర్లు, వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు పుచ్చకాయల సోమిరెడ్డి, కాసర్ల చంద్రశేఖర్ రెడ్డి, కార్యకర్తలు, రైతు సోదరులు బుచ్చాలు, వెంకటేశ్వరరావు, ఖాసీం, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులంత ఐకమత్యంగా ఉండండి

సత్తుపల్లి .నవంబర్ 11 ప్రభాతవార్త



సమాజంలో ఫోర్త్‌ఎస్టేట్ గా కొనసాగు సున్న మీడియా మిత్రులందరూ ఐక్యమత్యంతో ఉండాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు కోరారు సత్తుపల్లి జర్నలిస్టులు మ్యూచువల్ ఎయిడెడ్ కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న మీడియా మిత్రులకు ఎమ్మెల్యే దంపతులు చేతుల మీదుగా సోమవారం క్యాంపు కార్యాలయంలో సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి ఉంటూ ఎన్నో విషయాలను తెలియజేసే ఫోర్త్ ఎస్టేట్ గా కొనసాగుతున్న మీరంతా ఐక్యంగా ఉంటే సాధించలేని దంటు ఏది ఉండదని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు భవిష్యత్తులోజర్నలిస్టులకు ఉపయోగపడే హౌసింగ్ సొసైటీని రిజిస్ట్రేషన్ చేయించిన మీ అందరికీ అభినందనలు తెలియజేశారు అదేవిధంగా ఇక్కడ ఉన్నటువంటి జర్నలిస్టులు అందరూ ఒక తాటిపై ఉండాలనిమీ సమస్యల సాధనకు తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ కుమారులు సూచించారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావుస్థానిక జర్నలిస్టులు బి.వి.రామారావు స్వామి సతీష్ స్వామి గురవయ్య రామకృష్ణ భద్ర శీను అశోక శ్రీనివాసరావు పలువురు జర్నలిస్టులు హాజరైన వారిలో ఉన్నారు

## సర్వేను తనిఖీ చేసిన ఎంపీడీవో







**కూసుమంచి, నవంబర్ 11 (ప్రభాతవార్త) :**
కూసుమంచి మండల వ్యాప్తంగా జరుగుతున్న సమగ్ర ఇంటింటి సర్వేను ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి తనిఖీ చేశారు. సోమవారం ఆయన నర్సింహులగూడెం, చౌటపల్లి, పాలేరు గ్రామాలలో జరుగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేటర్లు గ్రామస్తుల నుంచి పూర్తి సమాచారం అవకతవకలకు తావులేకుండా సేకరించాలన్నారు. గ్రామస్తులు కూడా సిబ్బందికి సహకరించి వివరాలు తెలియజేయాలన్నారు. అప్పుడే ఎవరికి ఏమిలోటుందో ప్రభుత్వానికి నివేదిక అందించే అవకాశం ఉంటుందన్నారు. అందుకోసమే ఈ సర్వే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తుందన్నారు. సోమవారం మండలవ్యాప్తంగా 1563 కుటుంబాలు సర్వే చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు మండలం మొత్తం 20836 కుటుంబాలకు 3377 కుటుంబాలను సర్వే చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, పంచాయతీల సెక్రటరీలు రమేష్, రాజశేఖర్, హరీష్, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

## మిరపలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

**కూసుమంచి, నవంబర్ 11 (ప్రభాతవార్త) :**



ఖమ్మంజిల్లా వ్యాప్తంగా 36,481 ఎకరాలలో రైతులు మిరప సాగు చేస్తున్నారని, ప్రస్తుతం మిరప పైరు పూత,పిందె దశలో ఉందని కూసుమంచి ఏడీఏ సరిత తెలిపారు. సోమవారం ఆమె మీడియాతో



ప్రత్యేకంగా మాట్లాడుతూ మిరపరైతులు సస్యరక్షణ చర్యలలో భాగంగా కొమ్మకుళ్లు తెగులు నివారణకు వైరా కృషివిజ్ఞానకేంద్రం శాస్త్రవేత్తల సూచనమేరకు నివారణ చర్యలను రైతులకు సూచించారు. కొమ్మకుళ్లు తెగులు ఆశిస్తే మొదట గోధుమ రంగునీటిమచ్చలు కొమ్మల భాగాలమీద ఏర్పడి కొమ్మలు, కాండం భాగాలు కుళ్లి, వాడిపోయి ఎండిపోతాయని తెలిపారు. ఇలాంటి తెగులు ఆశించకుండా ఉండాలంటే మొక్కలకు చిరుజల్లులు, మంచు వాతారణం అనుకూలంగా ఉంటుందన్నారు. కొమ్మకుళ్లు తెగులు ఆశిస్తే నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 30గ్రాములు, స్ట్రెప్టోసైక్లిన్ 1 గ్రాము 10లీటర్ల నీటికి లేదా పైరాక్లోస్ట్రోమిన్‌తో పాటు మెటిరామ్ 3గ్రాములు లేదా క్రిసాక్సిమ్ మీథైల్ 44.3శాతం ఎస్‌సీ 1.మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు.

## ఎమ్మెస్పీ జండా దిమ్మె పునర్నిర్మాణంకు అవకాశం ఇవ్వండి



**నేలకొండపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త:**
చెన్నారం గ్రామం నందు మహజన సోషలిస్టు పార్టీ జండా దిమ్మెను అకారణంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది కూల్చి వేసారని, దాన్ని తిరిగి పునర్నిర్మాణం చేసుకునేందుకు అధికారులు అవకాశం ఇవ్వాలని కోరుతూ సోమవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం నందు జరిగిన ప్రజావాణి కార్యాక్రమంలో మండల తహసీల్దార్ బి.మాణిక్యరావుకు ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి, పాలేరు డివిజన్ ఇంచార్జ్ వంగూరి ఆనందరావు, జిల్లా నాయకుడు పొట్టపింజర బాలస్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోళ్ళ వెంకన్న, మండల కార్యదర్శి మాదాసు వెంకన్న, నాయకులు వీరస్వామి తదితురులు పాల్గొన్నారు.

## రెండు రాష్ట్రాల స్థాయి ఎద్దుల పోటీలు, మహిళా కబడ్డీ పోటీలు

**నేలకొండపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త:**
కార్తీక పౌర్ణమి పర్వదినోత్సవంను పురస్కరించుకుని రాజేశ్వరపురం గ్రామం నందు ఈ నెల 12వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఎద్దుల పోటీలను నిర్వహించనున్నట్లు ఆగ్రామ మాజీ సర్పంచ్ ఎర్రబోయిన నర్సయ్య ప్రకటనలో తెలిపారు. అలాగే, రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఇన్విటేషన్ మహిళా కబడ్డీ పోటీలు జరపనున్నట్లు ఆపోటీల నిర్వాహకుల ప్రతినిధి యలమద్ది లెనిన్ వేర్వేరుగా తెలిపారు. ఈ పోటీలను పురస్కరించుకుని రాష్ట్ర ̄ సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరుకానున్నారని చెప్పారు.

## కలెక్టర్‌పై దాడిని ఖండించిన రెవెన్యూ సిబ్బంది



**కూసుమంచి, నవంబర్ 11 (ప్రభాతవార్త) :**
వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై జరిగిన దాడిని ఖండిస్తున్నట్లు కూసుమంచి తహసీల్దార్ కరుణశ్రీ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం, లగచర్ల గ్రామంలో ఏర్పాటు చేయనున్న ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం చేసిన ప్రజాభిప్రాయ సేకరణ గ్రామసభకు కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారని, ఆ సభలో రైతులతో అధికారులకు వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో ఆగ్రహించిన రైతులు భూములు ఇచ్చేదిలేదని తేల్చిచెప్పగా వారిని ఒప్పించే ప్రయత్నం ఘర్షణకు దారితీసింది. దీంతో గ్రామస్తులు కర్రలు, రాళ్లతో దాడి చేశారు. ఈ దాడి అత్యంత హేయమైన చర్య అని ఆమె అన్నారు. అధికారులపై దాడులు చేయడం ఏందని ప్రశ్నించారు. అందుకు సంఘీభావంగా తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం కార్యాలయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## మాజీ ఎమ్మెల్యే సతీమణి ముత్తమ్మ అనారోగ్యంతో మృతి





**నేలకొండపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త:**
పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు స్వర్గీయ పొట్టపింజర హుస్సేనయ్య సతీమణి పొట్టపింజర ముత్తమ్మ (85) సోమవారం బోదులబండ గ్రామం లోని స్వగృహం నందు అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలు పొట్టపింజర ముత్తమ్మకు నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మృతురాలు ముత్తమ్మ భౌతికకాయంను సందర్శించి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలు ముత్తమ్మ కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. అలాగే, పైనంపల్లి గ్రామంకు చెందిన కాంగ్రెస్ నాయకుడు నల్లాని మాధవరావు సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. మృతుడు మాధవరావు చిత్రపటం వద్ద వారు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు మాధవరావు కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ పాలేరునియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, మండల కాంగ్రెస్‌నాయకులు కట్టెకోల నాగేశ్వరరావు, నల్లాని మల్లిఖార్జునరావు, యడవల్లి నాగరాజు పాల్గొన్నారు.

## కాలినడకన విజయవాడ బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**నేలకొండపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని విజయవాడ నగరంలో గల కనకదుర్గ మ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకునేందుకుగాను సోమవారం తిరుమలాపురం గ్రామంకు చెందిన అయ్యప్ప స్వాములు బాణోత్ గౌతమ్, బాణోత్ ఉపేందర్, భూక్య ఉపేందర్ కాలినడకన బయలుదేరారు. దాదాపు 130 కిలోమీటర్‌ల దూరం అయ్యప్ప స్వాములు కాలినడకన విజయవాడ లోని కనకదుర్గమ్మ అమ్మవారికి దర్శించుకుని చీర,సారె సమర్పించనున్నట్లు వారు తెలిపారు.

## ముత్తమ్మ భౌతికకాయంకు నివాళులు అర్పిస్తున్న బిఆర్ఎస్ నేతలు

**నేలకొండపల్లి, ప్రభాతవార్త:**



మాజీ శాసనసభ్యుడు స్వర్గీయ పొట్టపింజర హుస్సేనయ్య సతీమణి పొట్టపింజర ముత్తమ్మ మృతి చెందిన సమాచారం తెల్సిన వెంటనే సోమవారం బోదులబండ గ్రామం లోని మృతురాలు ముత్తమ్మ ఇంటికి నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు వెళ్ళి ముత్తమ్మ భౌతికాయంను సందర్శించి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. బిఆర్ఎస్ నాయకులు అనగాని నర్సింహరావు, కుక్కల సామేలు తదితరులు పాల్గొన్నారు.

## మిరపలో కొమ్మ కుళ్ళు తెగులు నివారణకు రైతులు చర్యలు చేపట్టండి

**కామేపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త :**
మిరప పంటలో ఆశిస్తున్న కొమ్మ కుళ్ళు తెగులు నివారణ చర్యలపై కామేపల్లి మండల వ్యవసాయ అధికారి భూక్య తారా దేవి సోమవారం క్షేత్రస్థాయిలో మిర్చి తోటలను సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె పలు సూచనలు చేశారు. మిరపలో ఆశిస్తున్న కొమ్మకుళ్ళు తెగులుయాజమాన్యం ప్రస్తుతం మిరప పూతపిందె దశలో ఉంది.ఈ దశలో ఉన్న మిరపలో ప్రస్తుతం మారుతున్న వాతావరణ మార్పుల దృష్ట్యా మిరప పంటలో "కొమ్మ కుళ్ళు తెగులు"ఆశించినట్లు గమనించడం జరిగింది. కావున ఈ తెగులును తొలి దశలో గుర్తించి సకాలంలో సస్యరక్షణ చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. కొమ్మ కుళ్ళు తెగులు ముఖ్య గుర్తింపు లక్షణాలు ..మొదట గోధుమ రంగు నీటి మచ్చలు కొమ్మల భాగాల మీద ఏర్పడి కొమ్మలు, కాండం భాగాలు కుళ్ళి, వడలి ఎండి పోతాయి. ..కుళ్ళిన కొమ్మల



భాగాల మీద శిలీంధ్ర బీజాలు కనిపిస్తాయి. అనుకూల వాతావరణ పరిస్థితులు ..చిరుజల్లులు మరియు మంచు వాతావరణం అనుకూలంగా వుంటుంది. నివారణ చర్యలు నివారణకు గాను కాపర్ ఆక్సీక్లోరైడ్ 30గ్రా. + (స్ట్రెప్టోసైక్లిన్ 1 గ్రా. 10 లీటర్ల నీటికి లేదా పైరాక్లోస్ట్రోబిన్ + మెటిరామ్ 3 గ్రా. లేదా క్రిసాక్సిమ్‌మిథైల్ 44.3 ఎస్.సి 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని ఏవో తార దేవి కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ పి. వేదిత, రైతులు పాల్గొన్నారు

# రైతు కళ్ళల్లో ఆనందం చూడటానికే రుణమాఫీ చేశాం

**4లక్షల50వేల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నాం**

**ప్రభుత్వం విద్య,వైద్యానికి పెద్దపీట - మంత్రి**

**తెలంగాణలో దొర పాలన చూశారు**

**27రోజుల్లో రూ.18వేల కోట్ల రుణమాఫీ - మంత్రి**

**నేను పేల్చబోయే బాంబు ఏంటో కేటీఆర్‌కు తెలుసు అన్నారు**

**ఢిల్లీలో అదాని, అంబాని ఎవరిని కలిశారో కేటీఆర్ చెప్పాలన్నారు**

**చిన్నవెంకటగిరి గ్రామంలో సిసిరోడ్లు, డ్రైయిన్లు పనులకు శంఖుస్థాపన**

**లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మిప్రాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి**



*ఖమ్మం రూరల్, నవంబర్ 11, ప్రభాతవార్త:*
రాష్ట్ర ప్రభుత్వం రైతు కళ్ళల్లో ఆనందం చూడడానికి రైతు సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం ఖమ్మం రూరల్ మండలం చిన్నవెంకటగిరి ఏర్పాటు చేసిన సభలో పేర్కొన్నారు. చిన్న వెంకటగిరి గ్రామంలో పర్యటించి అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మంత్రి ఈ సందర్భంగా చిన్న వెంకటగిరి ఎస్సీ/బిసి కాలనీలో రూ.13లక్షల వ్యయంతో, ప్రాథమిక పాఠశాల వద్ద రూ.21లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసిరోడ్, డ్రైయిన్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 37మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి/షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు కళ్లలో ఆనందానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీ చేపట్టిందని 27 రోజుల్లో రూ.18వేల కోట్ల రుణమాఫీ చేసిందని, ఇంకా 13వేల కోట్ల రుణమాఫీ డిసెంబర్‌లోగా పూర్తి చేస్తామని చెప్పారు. గతంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం 19,36,000 ఇండ్లు కడితే ఇప్పుడు మొదటి విడతగా 4,50,000 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుందని రాబోయే 4ఏండ్లలో 20లక్షల ఇండ్లు లక్ష్యంగా పేద ప్రజలకు అందిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్రంలో దొరలపాలన చూశారని దొరలపాలనకు ఇసుకెత్తి ఇందిరమ్మ రాజ్యాన్ని పేద ప్రజలు తెచ్చుకున్నారని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో అందరూ సంతోషం కోసం పనిచేస్తున్నామన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు జారిపోతారనే భయంతో వచ్చే ఎన్నికల్లో మనమే గెలుస్తామని మభ్యపెడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తుందని పేదోడి పిల్లవాడికి మంచి విద్య అందేట్లు అనేక సంస్కరణలు చేపట్టిందని అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద రూ.657 కోట్లు ఖర్చుపెట్టి ,పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన చేసిందని అన్నారు. పూర్తి పారదర్శకంగా 40వేల మంది ప్రమోషన్లు, బదిలీలు చేపట్టిందని, మెగా డిఎస్సీ ద్వారా 11వేల 56టీచర్ ఉద్యోగాల నియామకం చేసిందని మంత్రి అన్నారు. 40శాతం మెర మెస్ చార్జీలు పెంచిందని కాస్మోటిక్ చార్జీలు పెంపుదల చేసిందని



మంత్రి తెలిపారు. అదే విధంగా ఈ రేస్ కార్లలో అవకతవకలు జరిగాయని ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఈ రేస్ కార్ల పందెంలో జరిగిన అవినీతిపై గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తే ఇంతవరకు ఎలాంటి రెస్పాన్స్ రాలేదన్నారు. కేంద్ర మంత్రులను ప్రాదేయపడి కేసు వెనక్కి తీసుకునేందుకు కేటీఆర్ ఢిల్లీకి వెళ్లినట్లు తెలిపారు. రెండు, మూడు రోజుల్లో ఏ బాంబు పేలుతుందో కేటిఆర్‌కు తెలిసే ఢిల్లీకి వెళ్లారన్నారు. అదాని, అంబాని లేక ఢిల్లీలో ఎవరిని కలిశారో కేటీఆర్ చెప్పాలన్నారు. కవిత లిక్కర్‌స్కామ్‌లో ఎవరు ప్రమేయంతో బెయిల్ పొందారో అదే రితీలో ఢిల్లీలో ఎవరిని కలిశారో నా దగ్గర ఆధారాలు ఉన్నాయన్నారు. ఒక్క కేసుకే కంగారుపడితే అనేక అవినీతి ఆరోపణలు ఉన్నా అన్నింటిని బయటపెడితే అంతరిక్షంలో దాక్కుంటారన్నారు. పేదలకు చెందాల్సిన ఆస్తులను కొల్లగొట్టిన వారిపై చట్టరీత్యాచర్యలు ఉంటాయన్నారు. కేబినెట్ అప్రూవల్ ముఖ్యమంత్రి అప్రూవల్ లేకుండా కేటీఆర్ విదేశాల్లోని తొత్తు సంస్థలకు నిధులు మళ్లించారన్నారు. ప్రజాప్రతినిధిని అదుపులోకి తీసుకొని విచారించాలంటే ధర్యాప్తు సంస్థలకు గవర్నర్ అనుమతి ఉండాలని ముందస్తుగా ఏసిబి అనుమతి కోరిందన్నారు. రేపోమాపో గవర్నర్ అనుమతి వస్తుందని ముందే గ్రహించిన కేటీఆర్ హైద్రాబాద్‌కు మకాం మార్చారని తెలిపారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసి తనపై కేసుకాకుండా చూడాలని కేటీఆర్ ప్రాదేయపడుతున్నార న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, స్వర్ణకుమారి, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బైరు హరినాథ్‌బాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు కందుకూరి వెంకటనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు,



## రూ.2.90 కోట్ల విలువ గంజాయి కాల్చివేత

**-భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌లోని**

**1160 కేజీల గంజాయి దగ్ధం**

*భద్రాచలం, ప్రభాతవార్త :*
రూ.2.90 కోట్ల విలువ చేసే 1160 కిలోల గంజాయిని సోమవారం కాల్చివేయించామని ఖమ్మం జిల్లా డిప్యూటి కమిషనర్ జనార్థన్‌రెడ్డి తెలిపారు. భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో 35 కేసుల్లో పట్టుబడిన గంజాయిని కాల్చివేతకు డిస్పోజల్ అధికారిగా డిప్యూటి కమిషనర్ జనార్థన్‌రెడ్డి అదేశాలు జారీ చేయగా...భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 35 కేసుల్లో పట్టుబడిన 1160 కేజీల గంజాయిని ఏడబ్ల్యుఎం కన్సటింగ్ లిమిటెడ్ తల్లాడ మండలం గోపాల్‌పేట్‌లో ఉన్న దహన కేంద్రంలో గంజాయిని కాల్చివేసిట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. గంజాయిని దగ్ధం సమయంలో ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్థన్‌రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ గణేష్, భద్రాది కొత్తగూడెం ఎక్సైజ్ సూపరిండెంట్ జానయ్య, భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సీఐ రహీమున్నీసాబేగం, ఉన్నారు. గంజాయిని దహనం చేయడానికి ప్రయత్నాలు చేసిన ఖమ్మం జిల్లా ఎక్సైజ్ అధికారులను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి అభినందించారు.

## ముత్తంగి అలంకారంలో దర్శనమిచ్చిన భద్ర్రాద్రి రామయ్య

*భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :*
దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో స్వామి సోమవారం ముత్తంగి అలంకారంలో దర్శనమిచ్చారు. ముందుగా ఆలయ అర్చకులు ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన సేవా కాలం నిత్యబలిహరణం, అభిషేకం, తదితర నిత్య పూజాది కార్యక్రమాలు యధావిధిగా జరిపారు. తదుపరి బేడా మండపంలో ప్రత్యేకంగా అలంకరించిన నిత్య కళ్యాణ మండపంలో స్వామి వారి ఉత్సవమూర్తులకు నిత్య కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు కల్యాణ లడ్డూలను అందజేశారు.

## సూరమ్మ సమస్యలు తీరేదెన్నడో ..?

**-తీర్చే నాథుడే లేడా ..?**

**-ముసలి తనంలో భర్త, కొడుకును కోల్పోయి అష్టకష్టాలు పడుతున్న వృద్ధురాలు సూరమ్మ**

**-సుమారు 70 సంవత్సరాల వయస్సులో పెన్షన్ మంజూరు కాక మనోవేధన**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
చేతికి అందివచ్చిన కొడుకు అనారోగ్యానికి గురై గత నాలుగు సంవత్సరాల క్రితం మృత్యువాత పడగా ... ముసలితనంలో తోడుగా ఉండే భర్త రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా ... ముసలితనంలో ఉండి పెన్షన్ మంజూరుకాక ఒక వృద్ధురాలు అష్టకష్టాలు పడుతున్న వైనం అందరిని కలచి వేస్తుంది. దుమ్ముగూడెం మండల పరిధిలోని పరిధిలోని ములకపాడు గ్రామంలో ఉంటున్న చిలకాని సూరమ్మ అనేకమార్లు వృద్ధాప్య పెన్షన్‌కు, వితంతు పెన్షన్‌కు అర్హురాలు. కానీ ఆ పెన్షన్‌ల కొరకు ప్రభుత్వానికి ధరఖాస్తులు చేసుకున్నా మంజూరు కాకపోవ డంతో మనోవేధనకు గురవుతుంది. తన భర్త ఏకైక కుమారుడు అనారోగ్యంతో మృతిచెందగా ఆ వృద్ధురాలు కూలి పనులు చేసుకుంటూ పొట్టగడుపుకునే పరిస్థితి నెలకొని ఉంది. ఈ వృద్ధాప్యంలో ప్రభుత్వం అందించే పెన్షన్ అందితే తనకు ఆసరాగా ఉంటుందని ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఇంత వరకు ప్రభుత్వ అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ ఆమెను పట్టించుకున్న పాపాన పోలేదు. భర్త కుమారుడు మరణించడంతో పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ వృద్ధురాలికి ప్రభుత్వం అందించే రేషన్, పెన్షన్ అందక అనేక అవస్థలు పడుతుంది. ప్రభుత్వాలు మారినా పట్టించుకునే పాపాన పోలేదని ప్రభాతవార్త ముందు వాపోయింది. అనేకమార్లు



మీసేవాలో రేషన్ కోసం, పెన్షన్ కోసం ధరఖాస్తు చేసుకున్నా ఇంత వరకు తనకు పెన్షన్ మంజూరు కాకపోవడంతో తన బాధ ఎవరికి చెప్పాలో అర్థం కాక ధీనవస్థ స్థితిలో వృద్ధురాలు ఉంది. గతంలో పలుసార్లు గ్రామపంచాయతీ అధికారులు తన ఇంటికి వచ్చి వివరాలను సేకరించి సమాచారం రాసుకుని వెళ్ళి అవి బుట్టదాఖలే అయ్యాయని కన్నీరుమున్నీరు పెట్టుకుంది. స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ అధికారులు సూరమ్మ యొక్క పరిస్థితిని గమనించి ఆమెకు పెన్షన్ మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆమెతో చుట్టూ పక్కల ఉన్న ప్రజలు విన్నవించుకుంటున్నారు. తనకు పెన్షన్ మంజూరు అయ్యేలోపు ఉంటానో ... ఉండనో అనే మనోవేధనకు గురవుతుంది. ఏది ఏమైనా ఇటువంటి వృద్ధురాలి పరిస్థితిని గమనించి ఉన్నతాధికారులు త్వరిత గతిన ఆమెకు పెన్షన్ మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన మంత్రి తుమ్మల

*రఘునాథపాలెం, నవంబర్ 11, ప్రభాతవార్త:-*
చింతగుర్తి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తమ్మిన్ని నాగేశ్వరరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ



హైదరాబాదులో చికిత్స పొంది ఇంటి వద్ద ఉంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని మంత్రి అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, చింతగుర్తి నాయకులు కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఒలంపిక్స్ లక్ష్యంగా క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తాం

**వైరా, నవంబర్11,ప్రభాతవార్త:** ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారతదేశానికి ఒలంపిక్స్‌లో సరైన స్థానం తీసుకురావడం కోసం ప్రత్యేక ప్రణాళికతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని రెవెన్యూ శాఖమంత్రి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం వైరా సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో పదో జోనల్‌స్థాయి జోనల్ స్పోర్ట్స్ మీట్ 2024ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి





మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని విద్యార్థులు ఈ అవకాశాలను ఉపయోగించుకొని ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వరనయంలో నాలుగు రోజులపాటు జరిగే



జోనల్ స్థాయి క్రీడల్లో విద్యార్థులు సోదర భావంతో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని ఆయన ఉద్భోదించారు. సంక్షేమ గురుకులాలు భవిష్యత్తులో ఇంటిగ్రేటెడ్ గురుకులాలుగా మరింత నాణ్యమైన విద్యార్థికి అవసరమైన నైపుణ్యాలను అందిస్తామన్నారు. గురుకులంలోని ప్రతి విద్యార్థి చదువుతోపాటు సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన క్రీడలు, సాంస్కృతిక నైపుణ్యాలు పెంపొందించేందుకు కృషి చేస్తామన్నారు. విద్యార్థులు అన్ని అవకాశాలను ఉపయోగించుకొని క్రమశిక్షణతో ఎదగాలని ఆయన సూచించారు. 4వ జోన్ జోనల్ ఆఫీసర్ కొప్పుల స్వరూపరాణి అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంభ కార్యక్రమంలో సాంఘిక



సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జాయింట్ సెక్రటరీ కంభంపాటి శారద, గురుకుల క్రీడా ప్రతిభను వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో విద్యార్థులు సాధజంచిన జాతీయ, అంతర్జాతీయ ప్రతిభ పాటవాలను ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. అదేవింగా విశిష్ట అతిథిగా హాజరైన వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గాన్ని క్రీడల్లో ముందుకు తీసుకోవడానికి ముఖ్యమంత్రి, మంత్రి పొంగులేటి సహకారంతో ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. భవిష్యత్తులో వైరా నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తయారు చేయడానికి ప్రతిఒక్కరి సహాయ సహకారాలు తీసుకుంటానని ఈ సందర్భంగా తెలిపారు. విద్య వైద్యంతో పాటు క్రీడల్లోను సంప్రదాయత ఇస్తూ ప్రతిభ చూపే విద్యార్థులను క్రీడాకారులను ఒలంపిక్స్ లక్ష్యంగా తీసుకుపోవడంలో ముందుంటానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ముందుగా జోనల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం సూచికగా జాతీయ జెండా, ఒలంపిక్స్



జోనల్‌క్రీడా పతాకాలను మంత్రివర్యులు, ఎమ్మెల్యే, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్‌ఖాన్‌లు ఎగరవేశారు. అనంతరం క్రీడాజ్యోతిని వెలిగించి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన గౌరవ వందన మార్చ్ ఫాస్ట్ ఒళ్ళు గగుర్పాటుచేలా కొనసాగింది. అనంతరం జోనల్ స్పోర్ట్స్ మీట్ వివరాలు ఇంచార్జి కె.శ్రీదేవి క్రీడా వివరాలను వేదికకు పరిచయం చేశారు. వైరా బాలికల గురుకుల విద్యార్థినిలు స్వాగత నృత్యం అలరించింది. ఈ కార్యక్రమంలో సంక్షేమ గురుకులాల జాయింట్ సెక్రటరీ కంభంపాటి శారద, జోనల్ ఆఫీసర్ కొప్పుల స్వరూపరాణి, స్థానిక ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సమత, గురుకుల



ప్రిన్సిపాల్స్ చావా జ్యోతిలిల్లీ, విజయదుర్గ, విజయ్‌కుమారి, మైథిలి, ఎం.స్వరూపరాణి, ఐనాల సైదులు, రామయ్యా, బక్కా నాగేశ్వరరావు, రిణాధారి, కుసుమ, శివకుమారి, విజయనిర్మల, జోనల్ సూపరిండెంట్ సంజీవరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, టిసాయికిరణ్, ఫిజికల్ డైరెక్టర్లు మాధవిలత, స్వరూప, న్యాన్సీనయోమి, రజి, దీప్తి, సుజాత, ఉపాధ్యాయ అధ్యాపకులు, ఫిజికల్ డైరెక్టర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో మొదటి రోజు అథ్లెటిక్స్ పోటీల్లో విజేతలు

అండర్17 విభాగంలో

1500 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అక్విలసాయిశ్రీ(ములకలపల్లి), డి.సాగరిక

(టేకులపల్లి), పి.కీర్తినందన(వైరా), 800మీటర్ల పరుగు పందెంలోప్రథమ, ద్వితీయ, తృతయ బహుమతులు వరుసగా బి. వాణి (దాన్ వాంఖగాడెం), ఎం.హర్షిని(ఇల్లందు), డి.సాగరిక(టేకులపల్లి)

అండర్19 విభాగంలో

1500 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా ఎన్.భావన(ములకలపల్లి), 800 మీటర్ల పరుగు పందెంలో వి.లావణ్య(కల్లూరు), యు.తేజస్విని (అంబేద్కర్ జూనియర్ కాలేజ్ ఖమ్మం), టి.తేజ

(వైరా) విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి పొంగులేఇ శ్రీనివాసరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్‌లు బహుమతులు ప్రధానం చేశారు.

## ఏకలవ్య ప్రిన్సిపల్, వార్డెన్ సస్పెండ్ చేయాలి -ఆదివాసీ నాయకులు కణితి సమ్మయ్య, కొమురం చంటిబాబు డిమాండ్

**దుమ్ముగూడెం, నవంబర్11,ప్రభాతవార్త:** మండలం లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఏకలవ్య పాఠశాలలో



చదువుతున్న ఇంటర్ విద్యార్థినిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటనలో ఏకలవ్య మోడల్ పాఠశాల ప్రిన్సిపల్, వార్డెన్‌లను సస్పెండ్ చేయాలని, దుమ్ముగూడెం మండల ఆదివాసీ యువ నాయకులు కణితి సమ్మయ్య, సోడి చంటిబాబులు డిమాండ్ చేశారు. సోమవారం లక్ష్మీనగరంలో వారు మాట్లాడుతూ .. గత నాలుగు నెలలుగా జిల్లాలో ఆశ్రమంలో పనిచేస్తున్న పది మంది విద్యార్థులు మృత్యువాత పడ్డారని, దుమ్ముగూడెంలో ఉన్న ఏకలవ్య పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్యయత్నానికి కాలకులైన ఏకలవ్య ప్రిన్సిపల్, వార్డెన్‌లపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఏకలవ్య పాఠశాలలో గత కొన్ని నెలలుగా అనేక సమస్యలు తలెత్తినప్పటికి సంబంధిత ఆర్సీవో పట్టించుకోకుండా కాలయాపన చేయడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులకు తప్పుడు నివేదికలు ఇస్తున్న ఆర్సీవోపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్, వార్డెన్, కారణంగానే విద్యార్థిని మనోవేధనకు గురై ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిందని వారు తెలిపారు.

## క్రీడా మైదానం అభివృద్ధి చేయాలి - పినపాక ఎమ్మెల్యే పాయంకు వినతి

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్11:** మణుగూరు మండలంలోని



రామానుజవరం గ్రామంలో గల భగత్‌సింగ్ క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయాలని కోరుతూ మాజీ సర్పంచ్ బాడిశ సతీష్ ఆధ్వర్యంలో సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రవి, సాంబ, కోటయ్య, శ్రీను, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్వీట్లు పంచుతున్న మైనార్టీ నాయకులు



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్11:** మణుగూరు మండలం పీవీ కాలనీలో మండల కాంగ్రెస్ పార్టీ ముస్లీం మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి,భారతరత్న మౌలాన అబుల్ కలాం ఆజాద్ జయంతి,జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మైనార్టీ స్కూల్ విద్యార్థులకు స్వీట్స్ అందజేసి బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, ముస్లీం మైనార్టీ నాయకులు ఎండీ గౌస్ పాషా, బషీర్,ఎండీ రహీం, లతీఫ్, పల్లం నాగేశ్వరరావు

## నేడు పినపాక ఎమ్మెల్యే పాయం పర్యటన

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్11:** ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం మణుగూరు, పినపాక మండలాల్లో పర్యటించనున్నారు. పినపాక మండలంలోని భూపాలపట్నం గ్రామంలో ఉదయం 9గంటలకు, మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో ఉదయం 10 గంటలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలోమణుగూరు, పినపాక మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, రైతులు, అభిమానులు సాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు.